ప్రజాశక్తి
బుధవారం 2 అక్టోబర్ 2024
8 పేజీలు

విశాఖపట్నం

అనకాపల్లి

రిజిస్ట్రేషన్ శాఖలో... అక్రమ బదిలీల జాతర

- నచ్చిన చోట పోస్టింగులకు ముడుపులు
- గ్రేడ్‌లతో నిమిత్తం లేకుండా లాబీయింగులతోనే...
- విశాఖ జిల్లాలో చేతులు మారిన రూ.కోట్లు
- ప్రభుత్వ జీవోలు, నిబంధనలను ఉల్లంఘించిన డిఐజి, ఐజి కార్యాలయాలు

ప్రజాశక్తి - గ్రేటర్ విశాఖ బ్యూరో

సొంత శాఖలోని అధికారుల బదిలీలు ఆ శాఖలో ఉన్నతాధికారులకు 'కాసు'లు కురిపిస్తాయన్నది ప్రత్యేకించి చెప్పాల్సిన పనిలేదు. కానీ స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్స్ శాఖలో ఈ వ్యవహారం 'మామూలు'గా ఉండదన్నది మాత్రం ఎవ్వరైనా అంగీకరిస్తారు. ఈనెల 15న ఆ తర్వాత జరిగిన సబ్ రిజిస్ట్రార్‌ల బదిలీల్లో ఆ శాఖ ఉన్నతాధికార కార్యాలయాలు నోట్ల కోసం నిబంధనలను పూర్తిగా ఉల్లంఘించారన్నది తెలుస్తోంది. రిజిస్ట్రార్ ఆఫీసు (ఆర్ఒ)ల్లో సబ్ రిజిస్ట్రార్ పోస్టులను గ్రేడ్‌ల ప్రకారం విభజన చేసి 48 మంది బదిలీలకు కౌన్సెలింగులు జరిపి బదిలీలకు శ్రీకారం చుట్టారు. దీంట్లో పెద్ద ఎత్తున ఆర్థిక అవకతవకలు చోటుచేసుకున్న విషయం వెలుగులోకి వచ్చింది. శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం, అనకాపల్లి జిల్లాలన్నింట్లోనూ జరిగిన ఈ బదిలీల్లో భారీగా ఆర్థిక అక్రమాలు చోటుచేసుకున్నాయి. ప్రధానంగా విశాఖ జిల్లాలో జీవో ఆర్‌టి నెంబర్ 638 ప్రకారం గత సెప్టెంబర్ 22న జరిగిన బదిలీల్లో 8 పోస్టింగులు ఆ శాఖలో పనిచేసేవారందరినీ ఆశ్చర్యానికి గురిచేశాయి. పూర్తిగా నిబంధనలను తుంగలోకి తొక్కి రూ.కోట్ల కోసం ఉన్నతాధికారులు కక్కుర్తిపడ్డారంటూ తాజాగా రిజిస్ట్రేషన్ కార్యాలయాల ఉద్యోగుల్లో చర్చకు తావిస్తోంది.

ముడుపులతో మారిపోయిన పోస్టింగులు...

సి గ్రేడ్ ఉన్నవారికి ఎ గ్రేడ్, ఎ గ్రేడ్ ఉన్నవారికి సి గ్రేడ్‌లో జీవో ప్రకారం బదిలీల్లో ప్రాధాన్యం ఇవ్వాల్సి ఉంది. అంటే గ్రామీణ ప్రాంతంలో ఉన్న వాళ్లను నగరానికి, నగరంలో ఉన్న వాళ్లను రూరల్‌కు మార్చాల్సి ఉండగా ఇక్కడ వారికి ఇక్కడే అంటే నగరంలోనే సర్దుబాటు చేసెయ్యడం పెద్ద అవినీతి భాగోతానికి తెర లేపింది. దీంట్లో విశాఖ డిఐజి కార్యాలయ ఉన్నతాధికారి చేతిలో పూర్తి సమాచారం ఉన్నా ఐజి కార్యాలయం కేంద్రంగా జరిగిన 'ముడుపుల' భాగోతానికి ఈ కార్యాలయమూ 'సై' అంటూ పోస్టింగులు ఇచ్చేశారు. మరోవైపు అధికార పార్టీ రాజకీయాలకు కాకుండా గత ప్రభుత్వానికి అనుకూలంగా ఉండేవారికి లబ్ధిజరిగేలా ఈ సర్దుబాట్లు జరిగాయన్న చర్చలు సాగుతున్నాయి. ఇదిలా ఉండగా పైన పేర్కొన్న 8 పోస్టింగులకు సంబంధించి చూస్తే ఒక సబ్‌రిజిస్ట్రార్‌ను యలమంచిలి నుంచి ఎ గ్రేడ్‌లో లంకెలపాలేనికి అదే గ్రేడ్‌లో, ఇదే గ్రేడ్‌లో కొత్తవలస నుంచి గాజువాకకు, గోపాలపట్నం నుంచి అనకాపల్లి, భోగాపురం నుంచి పెదగంట్యాడకు, పెందుర్తి నుంచి విజయనగరం, విజయనగరం నుంచి అనకాపల్లి మరొక ఎస్ఆర్, మధురవాడ నుంచి విశాఖపట్నానికి, మరో ఎస్ఆర్‌ను రిజిస్ట్రార్ కార్యాలయాలకు బదిలీ చేయడం వెనుక పెద్ద ఎత్తున రూ.కోట్లు చేతులు మారాయన్నది స్పష్టమవుతోంది.

సీనియారిటీని పక్కనపెట్టి....

సాధారణంగా పోస్టింగులు సీనియారిటీ, ప్రభుత్వ

మిగతా 2లో..

వార్త మెయిన్‌లో..

ఈడీ వర్క్స్ కార్యాలయాన్ని ముట్టడించిన స్టీల్‌ప్లాంట్ కాంట్రాక్ట్ కార్మికులు

ఉక్కు కాంట్రాక్ట్ కార్మికుల కన్నెర్ర

స్టీల్‌ప్లాంట్ కాంట్రాక్టు కార్మికుల తొలగింపు ఆపాలి

వైసిపి ఎమ్మెల్సీ బొత్స

ప్రజాశక్తి- ఎంవిపి కాలనీ : విశాఖపట్నం స్టీల్‌ప్లాంట్‌లో 3765 మంది కాంట్రాక్ట్ కార్మికుల తొలగింపుపై కేంద్రప్రభుత్వంపై రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఒత్తిడి తీసుకొచ్చి నిలుపుదల చేయాలని వైసిపి ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ డిమాండ్ చేశారు. మంగళవారం సాయంత్రం లా సన్స్ బే కాలనీలోని ఆయన క్యాంపు కార్యాలయంలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, విశాఖపట్నం స్టీల్ ప్లాంట్‌ను ప్రయివేటీకరించేందుకు కేంద్రం ముందస్తు ప్రణాళికలతో అడుగులు వేస్తుందన్నారు. అధికారంలో ఉన్న చంద్రబాబు, పవన్ కల్యాణ్, బిజెపి నాయకులు వెంటనే కేంద్రం పెద్దలతో మాట్లాడి తొలగింపు చర్యలను ఆపాలని డిమాండ్ చేశారు. కేంద్రం నుంచి ఒక మంత్రి వచ్చి స్టీల్ ప్లాంట్‌ను కొనసాగిస్తామని, మరొక మంత్రి వచ్చి సెయిల్‌లో విలీనం చేస్తామని ఓ పక్క ప్రకటనలు చేస్తుంటే మరోపక్క కార్మికుల తొలగింపు జరుగుతుందని ఎద్దేవాచేశారు.

మద్యం పాలసీ ద్వారా 15 వేలమంది కార్మికులను రోడ్డుపాలు చేసేందుకు కూటమి ప్రభుత్వం సిద్ధమైందని ఆరోపించారు. సచివాలయం వాలంటీర్లకు రూ.పదివేలు ఇస్తామని, ఉద్యోగ భద్రత కల్పిస్తామని చెప్పి నేడు వారిని పక్కన పెట్టారని విమర్శించారు. రాష్ట్రంలో నిత్యవసర

మిగతా 2లో..

విశాఖ మహిళా సంఘాల నేతలపై కేసు కొట్టివేత

వార్త మెయిన్3లో..

పోర్టు హాస్పిటల్‌ను పిపిపికి ఇవ్వొద్దంటూ రిలే దీక్ష

వార్త మెయిన్‌లో..

ఇగ్నో అడ్మిషన్ల గడువు పెంపు

వార్త 2లో..

ప్రజలపై భారాలు తగదు : సిపిఎం

వార్త 2లో..

సీతారాం ఏచూరి సంస్మరణ సభలో మాట్లాడుతున్న అనకాపల్లి ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ వేదికపై మాజీ మంత్రి దాడి వీరభద్రరావు, సిపిఎం అనకాపల్లి జిల్లా కార్యదర్శి లోకనాథం తదితరులు

మానవతావాది ఏచూరి

సంస్మరణ సభలో వక్తలు

విశాఖలో విగ్రహం ఏర్పాటుకు కృషి : కొణతాల

వార్తలు మెయిన్‌లో..

స్పా, మసాజ్ సెంటర్లపై పోలీసుల దాడులు

ప్రజాశక్తి -ఎంవిపి కాలనీ : విశాఖలో నిబంధనలకు విరుద్ధంగా నిర్వహిస్తున్న స్పా, మసాజ్ సెంటర్లపై పోలీసులు ఆకస్మిక దాడులు చేశారు. నగర పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు స్పా, మసాజ్ కేంద్రాల్లో మాదక ద్రవ్యాలు, అక్రమ కార్యకలాపాలు, ఇతర అసాంఘిక చర్యలపై వస్తున్న ఫిర్యాదులను దృష్టిలో ఉంచుకొని సోమవారం రాత్రి 8 నుంచి 10 గంటల వరకు నగరవ్యాప్తంగా సుమారు 200 మంది సిబ్బందితో 83 స్పా, మసాజ్ కేంద్రాలలో తనిఖీలు జరిపారు. రెండు స్పా కేంద్రాలకు లేబర్ సర్టిఫికెట్ లేదని, 25 స్పా కేంద్రాలకు ఫైర్ ఎన్ఒసి లేదని, పది స్పా కేంద్రాలకు ట్రేడ్ లైసెన్స్ లేదని, 18 స్పా కేంద్రాలకు జిఎస్‌టి అనుమతులు లేవని, ఒక స్పా కేంద్రంలో సీసీ కెమెరాలు లేవని, రెండు స్పా కేంద్రాలలో సీసీటీవీ ఫుటేజ్ లభ్యం కాలేదని, ఒక స్పా కేంద్రంలో నలుగురు విదేశీ సిబ్బంది ఉన్నారని, మరొక స్పా కేంద్రంలో పశ్చిమబెంగాల్ సిబ్బందిని గుర్తించడం, మూడు స్పా కేంద్రాలలో తలుపులు గడియలు ఉన్నట్లు గుర్తించినట్లు పోలీసులు మంగళవారం ఒక ప్రకటన విడుదలచేశారు.

ఇంటింటా ఓటర్ల సర్వే 99.50 శాతం పూర్తి

విశాఖ జిల్లా కలెక్టర్ ఎంఎన్.హరేంధిర ప్రసాద్

ప్రజాశక్తి- విశాఖపట్నం : ఇంటింటా ఓటర్ల సర్వే ప్రక్రియ జిల్లాలో 99.50 శాతం పూర్తయిందని రాష్ట్ర ఎన్నికల కమిషన్‌కు విశాఖ జిల్లా కలెక్టర్ ఎంఎన్.హరేంధిరప్రసాద్ వివరించారు. జిల్లాల్లో చేపడుతున్న సంక్షిప్త సవరణ ఓటర్ల జాబితా తయారీలో అభ్యంతరాల స్వీకరణ, పరిశీలన అమరావతి నుంచి మంగళవారం రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వివేక్ యాదవ్ కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నుంచి జిల్లా కలెక్టర్ ఎంఎన్.హరేంధిర ప్రసాద్, డిఆర్ఒ కె.మోహన్‌కుమార్ భాగస్వామ్యం అయ్యారు. ఇంటింటా సర్వే, స్వీప్, పోలింగ్ స్టేషన్ల పెంపు, పెండింగ్ ఫారాలు తదితర అంశాలపై సిఇఒ వివరాలు అడిగారు. దీనిపై విశాఖ జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, అభ్యంతరాల స్వీకరణ, పరిశీలన పక్కాగా చేపడుతున్నట్లు చెప్పారు. జాబితాలో సవరణల కోసం వచ్చిన దరఖాస్తుల్లో 8,744 దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయని, అక్టోబర్ 5వ తేదీలోగా వాటిని పరిష్కరిస్తామని వివరించారు. బిఎల్ఒ స్థాయిలో ఉన్న 11 వేలు దరఖాస్తులపై విచారణ చేసి, చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీచేసినట్లు చెప్పారు. వీటిలో 2,850 మంది మృతి చెందిన ఓటర్లు ఉన్నట్లు గుర్తించామని, మిగిలినవి పరిశీలనలో ఉన్నాయని తెలిపారు. పోలింగ్ స్టేషన్ల పెంపుపై రాజకీయ పక్షాలతో సమావేశం నిర్వహించామని, వాటి వివరాలను సమర్పించనున్నట్లు తెలిపారు. స్వీప్ కార్యక్రమంపై ఇప్పటికే ముందస్తు ప్రణాళికను సిద్ధం చేసామని వివరించారు. ఈ సమావేశంలో భీమిలి ఆర్‌డిఒ ఎస్.భాస్కర్ రెడ్డి, ఎఇఆర్ఒలు, తదితరులు పాల్గొన్నారు.

మొదటి పేజీ తరువాయి..

రిజిస్ట్రేషన్ శాఖలో అక్రమ బదిలీల జాతర

జీవోల ప్రకారం ఏ శాఖలోనైనా సాగాల్సిన ప్రక్రియ. ఐతే ప్రభుత్వం విడుదల చేసిన గ్రేడ్‌ల వారీ నియామకాల ఉత్తర్వులు ఉన్నా సరే వాటిని పక్కనపెట్టడం ఒకటైతే బదిలీల జాబితాలో 48వ పేరున్న ఎస్‌ఆర్‌ను ఒకటో నెంబరుకు తీసుకొచ్చి మరీ పోస్టింగు ఇచ్చిన ఘన చరిత్ర ఈ శాఖ ఉన్నతాధికారులదే. మధురవాడ సబ్‌రిజిస్ట్రార్ గ్రేడ్- 1 సబ్‌రిజిస్ట్రార్ కానేకాదు. బి గ్రేడ్‌లోకి వచ్చే ఈయన్ను తీసుకొచ్చేందుకు ఐజి, డిఐజి కార్యాలయ అధికారులు తాపత్రయం పడుతున్నారన్న చర్చ సాగుతోంది. ఈయనకు పెదగంట్యాడ పోస్టింగు ఇచ్చినా అక్కడ చేరలేదు. ఎందుకంటే గత ప్రభుత్వంలో భూ అక్రమ లావాదేవీల్లో శ్రీకాకుళం, భోగాపురంలో పనిచేసి అనుభవం గడించిన ఈయనకు కోరుకున్న చోటే మధురవాడ ఆర్‌ఒలోనే సబ్‌రిజిస్ట్రార్ పోస్టు ఇచ్చే యత్నాలు సాగిస్తున్నారు. కొద్దిరోజుల్లో ప్రభుత్వం నుంచి జీవో తెచ్చుకుని మధురవాడ ఎస్‌ఆర్‌గా చేరే అవకాశం ఉండడంతో ఇక్కడ ఉద్యోగులు బెంబేలెత్తిపోతున్నారు. అవినీతి, అక్రమాలకు పాల్పడే అధికారుల మధ్యనే తాము మళ్లీ పనిచేయాల్సి వస్తుందన్న ఆందోళన చెందుతున్నారు. ఈ కార్యాలయాల్లో గల ఈ మొత్తం అవినీతి భాగోతంలో అధికార రాజకీయ నాయకులకు ప్రమేయం లేకుండా ఉన్నతాధికారులే కుమ్మక్కయిపోయి మొత్తం 48 బదిలీల్లో సుమారు 25 పోస్టులకు పైగానే ఉన్నతాధికారులు అమ్మేశారన్నది తెలుస్తోంది.

బదిలీల్లో అక్రమాలు నా దృష్టికి రాలేదు : డిఐజి బాలకృష్ణ

సబ్ రిజిస్ట్రార్‌ల బదిలీల్లో నిబంధనల ఉల్లంఘన ఏదీ జరగలేదని, తన దృష్టిలో లేవని, ఐజి కార్యాలయం నుంచి కూడా బదిలీల సందర్భంగా పరిశీలకుడు హాజరయ్యారని రిజిస్ట్రేషన్స్ శాఖ డిఐజి బాలకృష్ణ ప్రజాశక్తికి తెలిపారు. తన కార్యాలయంలో ఎలాంటి అక్రమాలు జరగలేదు, తానూ పాల్పడలేదు అంటూ డిఐజి బదులిచ్చారు.

స్టీల్‌ప్లాంట్ కాంట్రాక్టు కార్మికుల తొలగింపు ఆపాలి

ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయన్నారు. మీడియా సమావేశంలో వైసిపి జిల్లా అధ్యక్షులు గుడివాడ అమర్‌నాథ్, నాయకులు కెకె.రాజు, కరణం ధర్మశ్రీ, మాజీ మంత్రులు బూడి ముత్యాలనాయుడు, కారుమూరు నాగేశ్వరరావు, కురసాల కన్నబాబు తదితరులు పాల్గొన్నారు.

ప్రజలపై భారాలు తగవు : సిపిఎం

ప్రజాశక్తి - ఎంవిపి కాలనీ : ఎన్నికల్లో కార్పొరేట్ సంస్థల నుంచి ఎన్నికల బాండ్లు ద్వారా రూ.కోట్లు సంపాదించుకున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇప్పుడు వ్యాపారస్తులకు లాభాలు చేకూర్చే విధంగా ప్రజల మీద భారాలు వేస్తున్నాయని సిపిఎం మద్దిలపాలెం జోన్ కార్యదర్శి వి.కృష్ణారావు తీవ్రంగా విమర్శించారు. అధిక ధరలు నియంత్రించాలని, బ్లాక్ మార్కెట్ అరికట్టాలని డిమాండ్ చేస్తూ సిపిఎం మద్దిలపాలెం జోన్ కమిటీ ఆధ్వర్యాన మద్దిలపాలెం బస్టాండ్ వద్ద ధర్నా చేశారు. ఈ సందర్భంగా కృష్ణారావు మాట్లాడుతూ, కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం సుంకం 20 శాతం పెంచడం వల్ల వంట నూనె ధర లీటర్ రూ.40 మేర పెరిగిందన్నారు. బియ్యం కిలో రూ.70 దాటిందని, కందిపప్పు, మినపప్పు, చింతపండు, పోపుదినుసులు, ఉల్లిపాయలు, టమాటా ఇతర కూరగాయల ధరలన్నీ భారీగా పెరిగి పేదల మోయలేని భారంగా మారిందని ఆవేదన వ్యక్తంచేశారు. ఎన్నికల ముందు ధరలను అదుపు చేస్తామన్న ప్రభుత్వాలు ప్రజల మీద భారాలు వేయడం సిగ్గుచేటు అన్నారు. 2000 సంవత్సరంలో భారీగా ధరల పెంచిన చంద్రబాబు తొమ్మిదేళ్ల అధికారానికి దూరంగా ఉన్నారన్న విషయాన్ని గుర్తుంచుకోవాలనానరు. ఈ కార్యక్రమంలో సిపిఎం జోన్ నాయకులు చలపతి, అనపర్తి అప్పారావు, పీతల అప్పారావు, పి.వెంకట్రావు, ఎంవి.త్రినాధరావు, సింహాచలం, జెఆర్.నాయుడు, ఆర్ శ్రీను, రవి తదితరులు పాల్గొన్నారు.

పాలదంతాల పట్ల అశ్రద్ధ వద్దు : డాక్టర్ శ్రీవిద్య

అవగాహనా కార్యక్రమంలో మాట్లాడుతున్న డాక్టర్ శ్రీవిద్య

ప్రజాశక్తి -ఎంవిపి కాలనీ : పిల్లలకు తొలి దశలో వచ్చే పాల దంతాల పట్ల శ్రద్ధవహిస్తే రాబోయే శాశ్వత దంతాలు ఆరోగ్యంగా ఉంటాయని వీ డెంటల్ హాస్పిటల్ దంత వైద్య నిపుణులు డాక్టర్ శ్రీవిద్య పేర్కొన్నారు. పిల్లల దంతాల సంరక్షణపై వీ డెంటల్ హాస్పిటల్‌లో మంగళవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. యూరో కిడ్స్ ఫీల్డ్ విజిట్‌లో భాగంగా విశాఖలో ఉన్న వీ డెంటల్ హాస్పిటల్‌ను విద్యార్థులు, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు సందర్శించారు. ఈ సందర్భంగా డాక్టర్ శ్రీవిద్య దంతాలను తోమే విధానాన్ని పిల్లలకు వివరించారు. ప్రతి ఆరు నెలలకు ఒకసారి దంత వైద్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. పిల్లల కోసం ప్రత్యేకంగా రూపొందించిన టూత్ పేస్ట్, బ్రష్‌లను మాత్రమే వాడాలన్నారు. పిల్లలకు దంత పరీక్షలు నిర్వహించి పళ్ల గురించి అవగాహన కల్పించారు. గ్రూప్ ఫార్మాకు చెందిన పెడి ఫ్లోర్ టూత్ పేస్ట్‌లను, డ్రాయింగ్ పుస్తకాలను పిల్లలకు ఉచితంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో వీ డెంటల్ హాస్పిటల్ డైరెక్టర్ కెఎమ్‌కె.రమేష్, అడ్మినిస్ట్రేషన్ మేనేజర్ సిహెచ్.పార్వతి (అమల), డాక్టర్ తరుణ్, యూరో కిడ్స్ స్కూల్ ప్రిన్సిపాల్ సౌజన్య, గ్రూప్ ఫార్మా ప్రతినిధి రామ్‌శంకర్, మేరీ, తులసి, రాజేశ్వరి, ప్రశాంతి తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛ సేవలో నెల్కో పోర్ట్ ఉద్యోగులు, సిబ్బంది

ఆర్‌కె.బీచ్‌లో స్వచ్ఛతా హీ సేవ

ప్రజాశక్తి- ఎంవిపి కాలనీ : స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమంలో భాగంగా జిజిఎం (పిఎఫ్), నాల్కో పోర్ట్, ఎస్‌పిఎఫ్ సిబ్బంది మంగళవారం ఆర్కే బీచ్ వద్ద శుభ్రతా కార్యక్రమం నిర్వహించారు. సుమారు 100 మంది వరకు అధికారులు, సిబ్బంది, కార్మికులు పాల్గొని ఆ ప్రాంతాన్ని శుభ్రం చేసి చెత్తను తొలగించారు.

తాత్కాలిక ఉద్యోగులను విధుల్లోకి చేర్చుకోవాలి

ప్రజాశక్తి- విశాఖ కలెక్టరేట్ : తొలగించిన తాత్కాలిక ఉద్యోగులను తిరిగి విధుల్లోకి తీసుకొని, అప్పటి సర్వీసును కలపాలని ఆల్ ఇండియా నేషనల్ లైఫ్ ఇన్స్యూరెన్స్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి బొడ్డు అప్పారావు డిమాండ్ చేశారు. జివిఎంసి గాంధీ విగ్రహం వద్ద శాంతియుత నిరసన రెండో రోజు మంగళవారమూ కొనసాగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విశాఖ, నెల్లూరు డివిజన్‌లో 1993 నుంచి 1997 వరకు ఎంప్లాయిమెంట్ ఎక్స్ఛేంజి ద్వారా నియమించబడి, ముందస్తు నోటీసులు ఇవ్వకుండా తొలగించిన తాత్కాలిక ఉద్యోగులను తక్షణమే విధుల్లోకి తీసుకుని, పర్మినెంట్ చేయాలని విజ్ఞప్తి చేశారు. దీనిపై 27 ఏళ్లుగా జరుగుతున్న పోరాటానికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. తాము చేపట్టిన నిరసన నాలుగు రోజులు ఉంటుందని తెలిపారు. ఆల్ ఇండియా నేషనల్ లైఫ్ ఇన్స్యూరెన్స్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ నేతృత్వంలో ఆందోళన చేస్తున్నామని వెల్లడించారు. అప్పటి తాత్కాలిక ఉద్యోగుల్లో చనిపోయిన వారి కుటుంబాలకు ఎక్స్‌గ్రేషియా, పెన్షన్ ఇవ్వాలని, ప్రస్తుతం 60 ఏళ్లు దాటిన వారికి పెన్షన్ ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఫెడరేషన్ అధ్యక్షుడు ఎం.ముత్యాలు, నాయకులు దాడి నారాయణరావు, డి.సాల్మన్‌రాజు, కె.శ్రీనివాసులు పాల్గొన్నారు.

ఇగ్నో అడ్మిషన్ల గడువు పెంపు

ప్రజాశక్తి -ఎంవిపి కాలనీ : ఇందిరాగాంధీ జాతీయ సార్వత్రిక విశ్వవిద్యాలయం (ఇగ్నో) జులై 2024 విద్యా సంవత్సరానికి గానూ వివిధ దూరవిద్యా కోర్సులతోపాటూ ఆన్‌లైన్ కోర్సుల్లో ప్రవేశాల గడువును ఈ నెల 15వ తేదీ వరకూ పొడిగించినట్లు సంస్థ ప్రాంతీయ సంచాలకులు డాక్టర్ గోనిపాటి ధర్మారావు తెలిపారు. విశ్వ విద్యాలయం అందిస్తోన్న అన్ని సర్టిఫికెట్, డిప్లమో, పీజీ డిప్లమో, డిగ్రీ, అన్ని పీజీ కోర్సులలో ప్రవేశాలు అక్టోబర్ 15 వరకు లభిస్తాయని పేర్కొన్నారు. ఈ విద్యా సంవత్సరానికి గానూ ఇగ్నో అనేక రంగాలలో యువతకు ఉపాధి అవకాశాలు పెంచే కొత్త కోర్సులను అందిస్తోందని తెలిపారు. ఈ అడ్మిషన్లు ఆన్ లైన్ ద్వారా పొందాల్సి ఉంటుందని పేర్కొన్నారు. ఇగ్నో వెబ్‌సైట్‌లో ఉన్న అడ్మిషన్ల లింక్ https://ignouadmission.samarth.edu.in ద్వారా అడ్మిషన్లు పొందవచ్చని తెలిపారు. ఫీజులు కూడా ఆన్‌లైన్‌లోనే కట్టాల్సి ఉంటుందని వివరించారు. ఎంపిక చేసిన డిగ్రీ కోర్సులలో ఎస్‌సి, ఎస్‌టి. విద్యార్థులకు పూర్తి ఫీజు రాయితీకూడా విశ్వవిద్యాలయం కల్పిస్తోందని తెలిపారు. మరిన్ని వివరాలకోసం ఇగ్నో వెబ్‌సైట్‌ను, ఇగ్నో ప్రాంతీయ కేంద్రాన్ని ఈమెయిలు ద్వారా సంప్రదించాలని సూచించారు.

డాక్యుమెంట్ పోయినవి

ఇందుమూలంగా యావన్మందికి తెలియజేయనది ఏమనగా నా క్లయింట్ విశాఖపట్నం బస్తీ డో.నెం. 48-6-57/1 శ్రీనగర్ కాపురస్తులు Bhimarasetty Arjun, S/o. Late Paradesi Rao తెలియజేయనది తన ఆస్థికి Link Document A Registered Rectification Deed dated 31-7-2008 bearing Doc No. 2349/2008 Registered at Madhurawada S.R.O. నా కయింట్ తన ఇంటి వద్ద శ్రీనగర్‌లో గల జిరాక్సు తీసుకొనుటకు వెళ్ళినప్పుడు పోయినది కావున పై దస్తావేజు నెం. 2349/2008 ఎవరికైననూ దొరికిన ఈక్రింది అడ్రస్ వారికి అందజేయవలసినదిగా కోరుచున్నాము.

SUNKARA GANDHI
Advocate,
50-50-26/4, B.S.Layout,
Seethammadhara, Visakhapatnam.
Cell : 9440643227

IN THE HON'BLE COURT OF THE VI ADDL. SENIOR CIVIL JUDGE AT VISAKAHPATNAM
E.P. 69/2019 in O.S. 1068/2013

Between:
Smt. Sunkari Lakshmi . . . Decree Holder
And:
Marna Murali Krishna
. . . Judgement Debtors

వేలం ప్రకటన

పై నెంబరు అమలు పిటిషన్‌లో డిక్రీ బాకీ + వడ్డీ మరియు ఖర్చులు రాబట్టు నిమిత్తం పై తెలిపిన జడ్జిమెంట్ డెటారు యొక్క ఈక్రింది షెడ్యూలు ఆస్తిని **తేది:21-10-2024న** వేలం వేయుటకు మహారాజశ్రీ కోర్టు వారు ఉత్తర్వులు జారీ చేసియున్నారు. కావున వేలం **తేది: 21-10-2024న ఉదయం గం. 10-30 ని॥ల నుండి సా॥ గం. 5.00** మధ్య సమయంలో వేలం వేయుదురు. సదరు వేలంపాటలో పాల్గొన దలిచిన ఆసక్తి గల వారు పై తేదీన పై తెలిపిన శ్రీకోర్టు వారి ఎదుట హాజరై వేలం షరతులుకు లోబడి పాడుకొనవచ్చునని ఇందుమూలంగా యావన్మందికి తెలియజేయడమైనది.

SCHEDULE OF PROPERTY

R.C.C.Slabbed house bearing D.No.5-2/3, in an extent of 110 Sq. Yards covered by S.No. 168/2, situated at Venkatapuram Village, Gopalapatnam, Sub-Registry, Visakhapatnam, within the limits of Greater Visakhapatnam Municipal Corporation, and Bounded by
East : Site of Gorle Appala Naidu
South : Site of Malla Nooka Raju
West : Remaining site of Defendent
North : 30 Feet Road
DHR Value : Rs. 5,00,000/-
Amin Value : Rs. 4,50,000/-
JDR Value : Not Furnished

M.A.PRASAD (BAJI NAIDU)
A.RAMAKRISHNA
Advocates, Gopalapatnam
Visakhapatnam. Cell : 9246673639

IN THE HON'BLE COURT OF THE XIII ADDL. DISTRICT JUDGE AT: GAJUWAKA
A.S.51/2023

Between:
K.J.R. RAJU (died) & others
...Appellants
And:
P. Ganeswara Rao and others
...Respondents

NOTICE

To,
R-2: Smt. Baddem Satyavathi,
W/o. Prasad, aged 46 years,
R/at. D.No.18-15-5,
Maharanipeta,
Near Committee Hall,
Visakhapatnam-02.

Whereas the Appellants herein filed above appeal against you and the matter stands posted to **04-10-2024** for your appearance in the above Court.You are therefore called upon to appear before the above mentioned Court on **04-10-2024** at **10:30 A.M.** either in person or through an Advocate, failing which the matter will be decided in your absence.

By Order of the Hon'ble Court)
K. SUDHA RANI,
Advocate
Gajuwaka,
Visakhapatnam
Cell: 9494374886.

IN THE HON'BLE COURT OF THE VII SPECIAL MAGISTRATE AT: VISAKHAPATNAM
C.C.3245/2023

Between:
M/s. Abhaya Anjaneya Enterprises,
Rep. by its Prop.
Sri Vegi Srinivasa Rao
...Complainant
And:
M/s. ASPN Trading Company,
Rep. by its Proprietor
Smt. Rekha Dogra ...Accused

NOTICE

To,
Accused:
M/s. ASPN Trading Company,
Rep. by its Proprietor
Smt. Rekha Dogra, Ground floor
Shop No.3, Plot No.59,
Royal Garden, Dasna Village,
Ghaziabad, Uttar Pradesh

Please take notice that the above named Complainant filed the above C.C. against you, and the matter stands posted to **04-10-2024** for your appearance. You are hereby directed to appear before the Hon'ble Court either in person or through duly instructed Advocate on **04-10-2024** at **10:30 A.M** in the above Court to answer all material questions, failing which the matter will be heard and determined in your absence, exparte as per law.

(By Order of the Hon'ble Court)
K. GOVINDA RAJULU,
P. DILEEP KUMAR,
Advocates
Visakhapatnam,
Cell: 9246613978.

PUBLIC NOTICE INVITING OBJECTIONS

One of my clients intends to purchase the B-schedule mentioned property, which is part and parcel of of A-schedule property from **NCC VIZAG URBAN INFRASTRUCTURE LIMITED** (NCCVUIL), NCC House, Madhapur, Hyderabad, Telangana-500081, who purchased the entire A-schedule property from **ANDHRA PRADESH HOUSING BOARD.** reptd., by it's Vice Chairman & Housing commissioner, Vijayawada vide Regd. Sale Deed bearing Doc. No. 7342/2021 dt: 27.10.2021 and informed our client that ever since, they are in peaceful possession and enjoyment of the A-schedule property with absolute rights and without any encumbrances.

However, the vendor viz., **NCC VIZAG URBAN INFRASTRUCTURE LIMITED** (NCCVUIL) represented by it's authorized signatory Mr.KL. Santosh informed that they have entered into an unregistered agreement of sale dt:07.08.2024 with **ICONICA CITY LLP** rep. by it's authorized signatory Mr. Kottu Murali Krishna having its registered office at No.5AC-510 HRBR Layout, 2nd Block, Kalyan Nagar, Bangalore, Bangalore North, Karnataka-560043 for an extent of 18,085 sq.yds covered by Sy.No. 419/1. As such, the vendor **NCC VIZAG URBAN INFRASTRUCTURE LIMITED** (NCCVUIL) consented to add the said **ICONICA CITY LLP** as confirming party in the upcoming sale deed.

So, if anyone having/claiming any valid claim, right, title or interest in respect of the below mentioned B-schedule property or any objection to the said transaction in any manner whatsoever, may lodge their claims/objections before the undersigned **in writing** with supporting documentary proofs, within **3 days** from the date of this publication, lest, our client shall proceed with registration, presuming as no claims.

SCHEDULE-A

All that Piece of the property bearing **survey Nos. 411, 412, 419/1 and 419/3,** situated at Madhurawada Village,Visakhapatnam Rural Mandal,Visakhapatnam District, Andhra Pradesh, measuring Ac.97.30cts and bounded by:
East : Land situated under survey No.336(P)
West : Land situated under survey No.336(P)
North : Land situated under survey No.336(P)
South : Land situated under survey Nos. 127, 129, 130, 351, 352 & 355

SCHEDULE-B

All that piece and parcel of the portion of A-Schedule Property admeasuring 6540 sq.yds in survey number 419/1, situated at Madhurawada village, Visakhapatnam rural Mandal within the limits of Visakhapatnam Municipal corporation, Madhurawada SRO limits, Visakhapatnam district, Andhra Pradesh and bounded by:
EAST: Remaining portion of Survey No.419/1 of Madhurawada (V)
WEST: Remaining portion of Survey No.419/1 of Madhurawada (V)
NORTH: Remaining portion of Survey No.419/1 Madhurawada(V)
SOUTH: Road

GUDLA RAMESH
TV Padma Latha, J.Nagamani
ADVOCATES
#50-24-1, TPT COLONY, Seethammadhara,
VISAKHAPATNAM-13, **Mobile: 9246631973.**

ప్రజాశక్తి 3
బుధవారం 2 అక్టోబర్ 2024

ఉత్సాహంగా చెకుముకి సైన్స్ పోటీలు

ప్రజాశక్తి -తగరపువలస: చిట్టి వలస జెడ్పీ బాలుర ఉన్నత పాఠశాల వేదికగా మంగళవారం జన విజ్ఞాన వేదిక సైన్స్ సంబరాల్లో భాగంగా చెకుముకి పోటీలు నిర్వహించారు. మండలంలోని 22 పాఠశాలల నుంచి ఈ పోటీల్లో 8,9,10 తరగతుల విద్యార్థులు పాల్గొన్నారు. వీరిలో ప్రతిభ ఆధారంగా చిట్టి వలస జెడ్పి బాలురు, బాలికల హై స్కూల్స్, శారద పబ్లిక్ స్కూల్, భీమిలి సెయింట్ ఆన్స్ ఇంగ్లీష్ మీడియం స్కూల్, కేథరిన్ పబ్లిక్ స్కూల్, జివిఎంసి హైస్కూల్, ఫ్యూచర్ ఇన్నోవేటర్స్ స్కూల్ విద్యార్థులతో కూడిన ఏడు జట్లు ఈ నెల 27న విశాఖ నగరంలోని అల్లూరి విజ్ఞాన కేంద్రంలో జరుగు జిల్లాస్థాయి చెకుముకి పోటీలకు ఎంపికయ్యారన్ని నిర్వాహకులు తెలిపారు జనవిజ్ఞానవేదిక మండల గౌరవాధ్యక్షులు పొట్నూరు మురళీ మోహనరావు, అధ్యక్షులు పక్కి నాగేశ్వరరావు, కార్యదర్శి నయీముద్దీన్ అన్సారీ, ప్రతినిధి మురళీధర్ , డైట్ అధ్యాపకులు సోమయాజులు పాల్గొన్నారు

ఆనందపురం: స్థానికజిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చెకుముకి జోనల్‌స్థాయి పోటీలను నిర్వహించారు. మండలంలోని 18 పాఠశాలలకు చెందిన 80 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈపోటీల్లో గిడిజాల జిల్లాపరిషత్ పాఠశాల విద్యార్దులు ప్రథమ స్థానంలో, ఆనందపురం విద్యార్దులు ద్వితీయ, బోయపాలెం తృతీయ స్థానంలో నిలిచారు. వీరందరూ ఈనెల 27న జరుగబోవు జిల్లాస్థాయి పోటీలో పాల్గొంటారు. విజేతలకు హెచ్‌ఎం కె.రామకృష్ణ పట్నాయక్ బహమతులు అందజేసారు. జన విజ్ఞాన వేదిక కన్వీనర్ పెద్దింటి త్రినాధరావు, ఉపాధ్యాయులు కేజియా, భాస్కరరావు, పిఇటి ప్రసాద్ పాల్గొన్నారు.

మధురవాడ : జివిఎంసి 6వ వార్డు పీఎం పాలెం సృజన స్కూల్‌లో మంగళవారం జన విజ్ఞాన వేదిక కమిటీ ఆధ్వర్యంలో చెకుముఖి సైన్స్ సంబరాలలో భాగంగా జోనల్ స్థాయి పోటీలు నిర్వహించారు. జిల్లాలోని 14 స్కూల్స్ నుంచి 22 బృందాలుగా 66 మంది విద్యార్థులు పాల్గొన్నారు.కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక రాష్ట్ర నాయకులు మురళీధర్, జిల్లా సభ్యులు అప్పల రెడ్డి, నరసింహమూర్తి, రఘురామ, సృజన స్కూల్ కరస్పాండెంట్ షరీఫ్, ప్రసాద్ పాల్గొన్నారు.

భీమిలిలో ప్రతిభ చూపిన విద్యార్థులతో జెవివి ప్రతినిధులు, నిర్వాహకులు

అనకాపల్లి: జనవిజ్ఞాన వేదిక అనకాపల్లి శాఖ ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక దొడ్డి రామునాయుడు భవనంలో చెకుముకి సైన్స్ సంబరాల్లో భాగంగా మండల స్థాయి చెకుముకి ప్రతిభాపాటవ పరీక్షలు మంగళవారం నిర్వహించారు. ఈ పోటీలలో పట్టణంలోని 11 ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలకు సంబంధించి పాఠశాల స్థాయిలో గెలుపొందిన 54 మంది విద్యార్థులు పాల్గొన్నారు. మండల స్థాయి పరీక్షలలో ప్రైవేట్ పాఠశాలలకు సంబంధించి వాసవి బాలవిహార్ స్కూల్ మొదటి, రెండు స్థానాల్లోనూ, ప్రభుత్వ పాఠశాలలకు సంబంధించి జీవీఎంసీ ప్రధాన హైస్కూల్ మొదటి స్థానంలోనూ, గాంధీనగరం జీవీఎంసీ హైస్కూల్ ద్వితీయ స్థానంలోను నిలిచాయి. విజేతలైన ఈ నాలుగు టీములు జిల్లాస్థాయి పరీక్షలకు హాజరవుతారని జెవివి మండల కన్వీనర్ బొప్పే ఉమామహేశ్వరరావు తెలిపారు. ఈ పరీక్షలు రాసిన విద్యార్థులందరికీ సర్టిఫికెట్లు, బహుమతులుగా పుస్తకాలు అందజేశారు. విద్యార్థుల్లో సైన్స్ పట్ల ఆసక్తిని, ప్రశ్నించే తత్వాన్ని పెంపొందించే ఉద్దేశంతో ఈ పోటీలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక ప్రతినిధులు ఎం.నాగేశ్వరరావు, కె.నూకేశ్వరరావు, వి.ఉమాదేవి, ఎం.ఉమామహేశ్వరి, డి.సునీతా దేవి, ఏ లక్ష్మీతులసి పాల్గొన్నారు.

అచ్యుతాపురం : జన విజ్ఞాన వేదిక అచ్యుతాపురం శాఖ ఆధ్వర్యంలో మోసయ్యపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం చెకుముకి ప్రతిభ పాటవా పరీక్షలలో 60 మంది విద్యార్థులు పాల్గొన్నారు. మండలంలోని 20 ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలకు చెందిన విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారు. మండల స్థాయి పరీక్షలలో మొదటి స్థానంలో శ్రీభవాని విద్యానికేతన్ చెందిన డి.నక్షత్ర, ఎం.కుందన, కే.లోకాజ్ఞ, ద్వితీయ స్థానంలో కైట్స్ విద్యా విహార్ చెందిన సిహెచ్ అంకిత్, ఏ గ్రీస్మిత, డి అజయ్ కుమార్ సాధించారు. ప్రభుత్వ పాఠశాలలకు సంబంధించి ఎంజీపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన పి తారకేష్, దళాయి శ్రీ సమంత, భోజ రామోజీ మొదటి స్థానం, కొండకర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన ఎస్ లక్ష్మీ భారతి, పి పూజ, కే సునై ద్వితీయ స్థానం సాధించారు. విజేతలంతా జిల్లా స్థాయి పోటీల్లో పాల్గొంటారు. కార్యక్రమం ప్రారంభంలో హైస్కూల్ హెచ్‌ఎం పద్మావతి, జెవివి జిల్లా ప్రధాన కార్యదర్శి మారిశెట్టి వెంకట అప్పారావు, నాయకులు ఎం.రామ్ కుమార్, రేబాక రవికుమార్, అప్పారావు, యుటిఎఫ్ కార్యదర్శి జిఎస్ ప్రకాష్, కే కొండబాబు పాల్గొన్నారు.

నర్సీపట్నం టౌన్: జనవిజ్ఞాన వేదిక నర్సీపట్నం శాఖ ఆధ్వర్యంలో మంగళవారం జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో జరిగిన చెకుముకి సైన్స్ సంబరాల్లో భాగంగా ప్రతిభా పాటవ పరీక్ష నిర్వహించారు. ఈ పోటీలలో పట్టణంలోని 20 ప్రభుత్వ ప్రైవేట్, పాఠశాలల స్కూల్ స్థాయిలో గెలుపొందిన 60 మంది విద్యార్థులు పాల్గొన్నారు. మండల స్థాయి పరీక్షలలో ప్రైవేట్ పాఠశాలల సంబంధించి అమరావతి స్కూల్ మొదటి స్థానంలోనూ డాన్ బాస్కోస్ ద్వితీయ స్థానంలోనూ అర్హత సాధించారు. ప్రభుత్వ పాఠశాల సంబంధించి ఏ.పీ రెసిడెన్షియల్ స్కూల్ మొదటి స్థానంలోనూ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (మెయిన్) ద్వితీయ స్థానం లోను అర్హత సాధించారు. ఈ కార్యక్రమం ప్రారంభంలో జెట్టి ఎల్లమంద, శ్రీరామరాజు, గౌరు నాయుడు, జోగి నాయుడు తదితరులు ప్రశ్నాపత్రాన్ని ఆవిష్కరించారు. జె.వి.వి రాష్ట్ర ఉపాధ్యక్షుడు కె. త్రిమూర్తులురెడ్డి అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమానికి విశ్వనాథం సమన్వయ కర్తగా వ్యవహరించారు.

3న పాలిటెక్నిక్ కళాశాలలో జాబ్ మేళా

ప్రజాశక్తి -భీమునిపట్నం : స్థానిక ప్రభుత్వ మహిళా పాలిటెక్నిక్ కళాశాలలో ఈ నెల 3న జాబ్ మేళా నిర్వహించనున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సిహెచ్ మురళీకృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ అధ్వర్యంలో నిర్వహించే జాబ్‌మేళాకు 2023 -24లో ఉత్తీర్ణులైన డిప్లొమా, ఎలక్ట్రికల్, మెకానికల్ , ఇనుస్ట్రుమెంటేషన్ అండ్ కెమికల్, బిఎస్సీ కెమిస్ట్రీ, బి ఫార్మసీ, ఏదైనా డిగ్రీ, ఎస్ఎస్‌సి, ఇంటర్ ఉత్తీర్ణత పొందిన వారు అర్హులన్నారు. ఆసక్తి ఉన్నవారు అదేరోజున ఉదయం 10గంటలకు తమ పేర్లు నమోదు చేసుకోవాలన్నారు. వివిధ కంపెనీల ప్రతినిధులు హాజరై అభ్యర్థులకు ఇంటర్వ్యూలు నిర్వహిస్తారని, ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు.

దసరా సెలవులు పాటించాల్సిందే

ప్రజాశక్తి-సీతమ్మధార : రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు అన్ని యాజమాన్యాల పాఠశాలలు ఈ నెల 3 నుంచి 13 వరకు దసరా సెలవులను రచ్చితంగా పాటించాల్సిందేననిరాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు గొండు సీతారాం అన్నారు. మంగళవారం విడుదల చేసిన పత్రికా ప్రకటనలో శత శాతం సెలవులు అమలుపైకమిషన్ చైర్ పర్సన్ కేసలి అప్పారావు నేతృత్వంలో అన్ని జిల్లాల ఉన్నతాధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసినట్టు తెలిపారు. దసరా సెలవులు అమలులో ఎవరికీ ఎటువంటి మినహాయింపులు ఉండబోవన్నారు, దసరా సంబరాలు, ఇతరత్రా పేరుతో ప్రత్యేక తరగతులు నిర్వహిస్తే ంబాలల హక్కుల ఉల్లంఘనలుగా భావించి క్రిమినల్ చర్యలతో పాటు ఆయా పాఠశాలల గుర్తింపు రద్దుకు సిఫారసు చేస్తామన్నారు. దీనిపై apscpcr2018@ gmail.com మెయిల్‌కు ఫిర్యాదు చేస్తే తక్షణ చర్యలు తీసుకుంటామన్నారు.

డ్రోన్‌లతో దోమల నివారణ మందు పిచికారీ

ప్రజాశక్తి-పెందుర్తి :జివిఎంసి 97వ వార్డు చిన ముషిడివాడ, శ్రమశక్తి నగర్, కార్మిక నగర్ ప్రాంతాల్లో చెరువుల్లో డ్రోన్‌ల సాయంతో దోమల నివారిణి మందు పిచికారీ చేశారు. 97వ వార్డు కార్పొరేటర్ వసంత శంకరరావు మాట్లాడుతూ సీజన్‌లో మలేరియా, డెంగీ ఇతర వ్యాప్తి చెందకుండా దోమల నివారిణి పిచికారీ చేసినట్లు తెలిపారు.కార్యక్రముంలో శంకర్, ప్రసాదు రమణమూర్తి, బమ్మిడి రమణ మంగరాజు, కిషోర్ పాల్గొన్నారు

సామాజిక భవన స్థలంలో హెచ్చరిక బోర్డు

ప్రజాశక్తి - ఆరిలోవ : జివిఎంసి 10వ వార్డు రవీంద్రనగర్‌లో సామాజిక భవనం ఖాళీ స్థలాన్ని కాలనీ కమిటీ ఇటీవల అమ్మేసింది. దీనిపై వచ్చిన ఫిర్యాదు మేరకు మంగళవారం జివిఎంసి రెవెన్యూ శాఖ అధికారులు స్పందించారు. సంబంధిత స్థలంలో ప్రభుత్వ హెచ్చరిక బోర్డును ఏర్పాటు చేసారు. ఇది ప్రభుత్వం స్థలం, ఏవరైనా ఆక్రమిస్తే శిక్షార్హులౌతారని పేర్కొన్నారు..

స్వచ్ఛభారత్‌ను ఉద్యమంలా చేపట్టాలి

ప్రజాశక్తి-ములగాడ: స్వచ్ఛభారత్‌లో యువత భాగస్వాములై ఉద్యమంలా చేపట్టాలని సెయింట్ ఆన్స్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సిస్టర్ ప్రేమకుమారి అన్నారు. మంగళవారం కాలేజీ ఆవరణలో ఎన్‌ఎస్‌ఎస్ ఆధ్వర్యంలో స్వచ్ఛత హీ సేవ 4.0 ముగింపు కార్యక్రమం నిర్వహిచారు. 60వ వార్డు శానిటరీ ఇన్స్‌పెక్టర్ సతీష్, ఎన్‌ఎస్‌ఎస్ జిల్లా ప్రోగ్రామ్ అధికారి ఇపిఎస్. భాగ్యలక్ష్మి, సీనియర్ ప్రోగ్రాం అధికారి వై. అనసూయా దేవి, జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ సిస్టర్ కేస్లిన్, కళాశాల కరస్పాండెంట్ సిస్టర్ గెసిల్ల, ఎనఎస్ఎస్ పిఒలు అంజలీదేవి, సంధ్యారాణి, నదియా పాల్గొన్నారు.

సామాజిక బాధ్యతపై అవగాహన

ప్రజాశక్తి -తగరపువలస : స్థానిక అవంతి ఇంజనీరింగ్ కళాశాలలో మంగళ వారం ఎంబిఎ విద్యార్థులకు కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ (సిఎస్ఆర్) అనే అంశంపై అవగాహన కల్పించారు హెచ్ఆర్ ఎస్ఆర్ గ్రూప్ ప్రతినిధి జంపాన శ్రీనివాసరాజు మాట్లాడుతూ, విద్యార్థి దశ నుంచే ఫెయిర్ ట్రేడ్ ప్రాక్టీసెస్, రెడ్యూ సింగ్ కార్బన్ ఫుడ్‌ప్రింట్ ,చారిటబుల్ డొనేషన్స్, ఎన్విరాన్‌మెంటల్ రెస్పాన్స్ బిలిటీ మొదలగు అంశాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ బి మురళీకృష్ణ, డైరెక్టర్ డాక్టర్ ఎ చంద్రశేఖర్, ఎంబిఎ విభాగాధిపతి డాక్టర్ యు రాము అధ్యాపకులు పాల్గొన్నారు

దివీస్ నిధులతో సిహెచ్‌సి మరమ్మతులు

ప్రజాశక్తి- భీమునిపట్నం : చిప్పాడ, దివీస్ సంస్థ సిఎస్ఆర్ నిధులు రూ.12 లక్షలతో స్థానిక సిహెచ్‌సి మరమ్మతు పనులు పూర్తి చేసినట్లు వైద్యాధికారి డాక్టర్ ఎం ఫణికుమార్ తెలిపారు మంగళవారం నాటికి ఆపరేషన్ థియేటర్, ఎక్స్‌రే రూం అందుబాటులోకి వచ్చాయని, సిసి రోడ్డు నిర్మించామన్నారు. దివీస్ సిఎస్ఆర్ ప్రతినిధి ఎ శ్రీనివాస్, కె నరసింహ పాల్గొన్నారు

ఎబిసి నూతన కార్యవర్గం

ప్రజాశక్తి -భీమునిపట్నం : అసోసియేషన్ ఆఫ్ భీమిలి క్రికెటర్స్ (ఎబిసి) నూతన కార్యవర్గాన్ని నియమించారు. అసోసియేషన్ గౌరవాధ్యక్షునిగా స్థానిక ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు కుమారుడు రవితేజ, అధ్యక్షులుగా సన్ స్కూల్ అధినేత కె.శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శిగా గొలగాని నరేంద్ర కుమార్, కోశాధికారిగా సంతోష్, సహాయ కార్యదర్శిగా అడిదం అంజనీకుమార్‌లను నియమించారు. త్వరలో నియోజక వర్గ స్థాయి క్రికెట్ పోటీలు నిర్వహించనున్నట్లు ప్రధాన కార్యదర్శి నరేంద్ర కుమార్ తెలిపారు.

అగ్ని ప్రమాదాల నివారణపై అవగాహన

ప్రజాశక్తి- మాధవధార : అగ్ని ప్రమాదాల నివారణపై హోటల్స్ నిర్వాహకులు అవగాహన కలిగి ఉండాలని జిల్లా సహాయక అగ్నిమాపక అధికారి కెవిటి ప్రసాద్ అన్నారు. మంగళవారం 51వ వార్డు ఆర్ అండ్ బి జంక్షన్ వద్ద మారియట్ హోటల్ సిబ్బందికి అగ్ని ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరిస్తూ మాక్ డ్రిల్ నిర్వహించారు. హైడ్రన్స్, స్మోకింగ్ డిటెక్టర్స్, స్పింకలెర్స్ వంటి అత్యవసరమైనవాటిని నిత్యం అందుబాటులో ఉంచుకోవాలన్నారు. కార్యక్రమంలో లీడింగ్ ఫైర్‌మాన్ ఎ.చిరంజీవి, ఆర్ చిన్న పాల్గొన్నారు.

నేడు విద్యుత్‌కు అంతరాయం

ప్రజాశక్తి- ఆనందపురం: మండల కేంద్రంలోని 33/11 కెవి విద్యుత్ సబ్‌స్టేషన్ పెద్దిపాలెం ఫీడర్ పరిధిలో నిర్వహణ, మరమ్మతుల దృష్ట్యా ఈనెల 2న బుధవారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు పెద్దిపాలెం, పల్లిపేట, మచ్చువానిపాలెం, పొడుగుపాలెం, చందక, గొట్టిపల్లి, వెంకటాపురం, కుసులవాడ, బిపి.కల్లాలు తదితర ప్రాంతాలలో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని ఎపిఇపిడిసిఎల్ ఆపరేషన్స్ ఎఇఇ సురేష్ కుమార్ తెలిపారు. వినియోగదారులు గమనించాలని కోరారు.

ఉక్కు ప్రయివేటీకరణ ఆలోచన విరమించాలి

ప్రజాశక్తి-సీతమ్మధార : విశాఖ స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణ ఆలోచనను కేంద్ర ప్రభుత్వం వెంటనే విరమించుకోవాలని ఎఐటియుసి రాష్ట్ర వర్కింగ్ కమిటీ సభ్యులు జీ వామనమూర్తి డిమాండ్ చేశారు.ఈనెల 1,2,3 తేదీల్లో రాష్ట్రవ్యాప్త ప్రజా ఉద్యమానికి మద్దతుగా అక్కయ్యపాలెం నరసింహనగర్ రైతు బజార్ రోడ్డులో ఆటోడ్రైవర్లు నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా వామనమూర్తి మాట్లాడుతూ, స్టీల్‌ప్లాంట్ వంటి ప్రభుత్వరంగ సంస్థలకు కార్పొరేట్లకు కారుచౌకగా కట్టబెట్టాలన్న కేంద్రం చర్యలు దుర్మార్గమన్నారు.

బొగ్గు, ముడిసరుకు అందకుండా చేసి స్టీల్‌ప్లాంట్‌ను నిర్వీర్యం చేసి తద్వారా నష్టాలసాకుతో ప్రయివేటుకు కట్టబెట్టాలనుకున్న కేంద్ర చర్యలపై రాష్ట్రంలోని ఎంపిలు, ఎమ్మెల్యేలు ప్రకటనలకే పరిమితం కాకుండా కార్యాచరణకు దిగాలన్నారు.

అఖిలపక్షాన్ని కేంద్రం వద్దకు తీసుకెళ్లేలా సిఎం చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్‌పై ఒత్తిడి చేయాలన్నారు. నాలుగువేల మంది కాంట్రాక్టు కార్మికులను తొలగించాలన్న చర్యలు మానుకోవాలన్నారు. స్టీల్‌ప్లాంట్ జోలికి వస్తే గుణపాఠం తప్పదని హెచ్చరించారు. ధర్నాలో రావి కృష్ణ, జి శ్రీనివాస్, పి సాయికుమార్, జి గణేష్, ఎరికి నాయుడు, జి సూరిబాబు, ఎం రాము, టి.కృష్ణ, యాకోబ్ తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలల క్రీడల్లో విద్యార్థుల సత్తా

ప్రజాశక్తి - భీమునిపట్నం: స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో చిట్టివలస జెడ్‌పి హైస్కూల్ క్రీడా మైదానంలో జరిగిన మండలస్థాయి క్రీడాపోటీల్లో కస్తూర్బాపాఠశాల విద్యార్థినులు మంచి ప్రతిభ కనబరిచారని ప్రిన్సిపాల్ గంగా కుమారి తెలిపారు. 14, 17 ఏళ్ల లోపు బాలికల విభాగం కబడ్డీలో కె నవ్య శ్రీ, యు.తేజశ్రీ, ఖోఖోలో పి కావ్య, యోగాలో లలిత శ్రీ, రన్నింగ్‌లో నిరేష ప్రతిభ కనబరిచినట్లు తెలిపారు. చోడవరంలో జరిగిన అండర్ 19 కబడ్డీ పోటీల్లో ఇంటర్ సెకెండియర్ విద్యార్థిని కె దీపిక రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు.వీరిని ప్రిన్సిపాల్ ఉపాధ్యాయులు ఎస్ఎంసి చైర్మన్, వైస్‌చైర్మన్, సభ్యులు అభినందించారు

త్రోబాల్ పోటీల్లో సత్తా

ఆనందపురం: జాతీయ స్థాయి త్రోబాల్ పోటీలకు మండలంలోని గుడిలోవ విజ్ఞాన విహార్ విద్యార్థులు ఎంపికయ్యారు.విశాఖ ఎబిఎన్ కళాశాల మైదానంలో జరిగిన ఇంద్రాణి జగ్గారావు 34వ ఎపి రాష్ట్రస్థాయి త్రోబాల్ పోటీల్లో ఈ పాఠశాల విద్యార్థులు శ్రీవాత్సవ, దిలీప్‌కుమార్ సత్తా చాటారు. హైదరాబాదులో జరుగునున్న జాతీయ స్థాయి పోటీలకు ఎంఎకయ్యారు. వీరిని పాఠశాల యాజమాన్యం, ప్రిన్సిపల్ అభినందనలు తెలిపారు. జాతీయ పోటీల్లో సత్తా చాటి పతకాలతో రావాలని ఆకాంక్షిస్తూ, విద్యార్థులను అభినందించారు.

ఇండోర్ స్టేడియాన్ని విఎంఆర్‌డిఎ కమిషనర్ పరిశీలన

ప్రజాశక్తి -భీమునిపట్నం :జివిఎంసి ఒకటో జోన్ పరిధిలోని ఇండోర్ స్టేడియంను విఎంఆర్‌డిఎ కమిషనర్ విశ్వనాథన్ మంగళవారం పరిశీలించారు. జెడ్‌సి పిల్లి ప్రేమ ప్రసన్నవాణి పాల్గొన్నారు

ధరాభారంపై సిపిఎం నిరసన

నిరసన వ్యక్తం చేస్తున్న సిపిఎం, ప్రజాసంఘాల నేతలు

ప్రజాశక్తి -మధురవాడ : విచ్చలవిడిగా పెరిగిపోతున్న నిత్యావసరాల ధరలను తగ్గించాలని సిపిఎం మధురవాడ జోన్ కమిటీ నేతలు డిమాండ్ చేశారు. మంగళవారం ధరాభారంపై మధురవాడ మార్కెట్ కూడలి వద్ద నిరసన చేపట్టారు. ప్లకార్డులు పట్టుకుని, నినాదాలు చేస్తూ ఆందోళన చేశారు. ఈ సందర్భంగా సిపిఎం మధురవాడ జోన్ కమిటీ కార్యదర్శి డి అప్పలరాజు మాట్లాడుతూ, కేంద్రంలో మూడోసారి బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ధరలు విపరీతంగా పెరిగి పేద,మధ్య తరగతి ప్రజలు తీవ్ర ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. మూడునెలలుగా కూరగాయలు, కిరాణా సామాన్ల ధరలు విపరీతంగా పెరిగి, దినసరికూలీల జీవనం దుర్భరమైపోతుందని వాపోయారు. నిరుద్యోగులు తీవ్ర నిరాశ, నిస్పృహల్లో ఉన్నారన్నారు. సిపిఎం, సిఐటియు ఆధ్వర్యంలో చేపట్టిన నిరసనలో పి.రాజ్‌కుమార్, డి కొండమ్మ, బి భారతి, టికె.శారద, కె.సుజాత, డి. తులసి, వాసంతి, ప్రసన్న పాల్గొన్నారు.

వ్రిందాలో బోన్ కేన్సర్ సర్జరీ సక్సెస్

సర్జరీ వివరాలు తెలుపుతున్న డాక్టర్ వంశీధర్

ప్రజాశక్తి - ఆరిలోవ : ఆరిలోవ హెల్త్ సిటీలోని వ్రిందా కేన్సర్ ఆసుపత్రిలో అరుదైన బోన్ కేన్సర్‌కు విజయవంతంగా శస్త్రచికిత నిర్వహించారు. మంగళవారం ఆసుపత్రిలో విలేకర్ల సమావేశంలో ఆసుపత్రి వైద్యులు వివరాలను వెల్లడించారు. రాజాం ప్రాంతానికి చెందిన వెంకట్(38)కు బోన్ కేన్సర్‌తో బాధపడుతున్నాడు. ఆరిలోవ హెల్త్ సిటీ, వ్రిందా ఆసుపత్రి వైద్యులను సంప్రదించగా, పరీక్షలు నిర్వహించి బోన్ కేన్సర్‌గా నిర్ధారించారు. వ్రిందా ఆసుపత్రి డైరెక్టర్, చీఫ్ సర్జన్ డాక్టర్ వంశీధర్ పుట్రేవు, మెడికల్ ఆంకాలజిస్ట్ డాక్టర్ విజయలక్ష్మీ, రేడియేషన్ ఆంకాలజిస్ట్ డాక్టర్ ప్రేమ్‌చంద్, అనస్థీషియా విభాగపతి డాక్టర్ హరికృష్ణ వైద్యబృందం పాత పద్ధతిలో మాదిరిగా పూర్తిగా కాలుతీసేసి, జీవితాంతం అంగవికలుడిని చేయకుండా, ఎక్కడైతే కేన్సర్ వచ్చిందో ఆ ఎముకకు సర్జరీ చేసి కాలును నయం చేసారు. ఛత్తీస్‌గఢ్, ఒడిశా, తెలంగాణ, తెలంగాణలో చాలా అరుదుగా చేసే ఇటువంటి సర్జరీని వ్రిందా ఆసుపత్రిలో విజయవంతంగా నిర్వహించినట్టు డైరెక్టర్ వంశీధర్ పుట్రేవు తెలిపారు. రోగికి ఎటువంటి ఖర్చు లేకుండా ఆరోగ్యశ్రీ పథకం ద్వారా ఈ సర్జరీ చేసినట్టు తెలిపారు. ఆపరేషన్‌కు మొత్తం ఆరు గంటల సమయం తీసుకొని, విజయవంతంగా నిర్వహించినట్టు తెలిపారు.

సాంస్కృతిక రంగానికి చెన్నా విశేష సేవలు

ప్రజాశక్తి-సీతమ్మధార : సాంస్కృతిక రంగానికి చెన్నా తిరుమలరావు విశేష సేవలు అందించారని మాజీ డిప్యూటీ మేయర్ దాడి సత్యనారాయణ ప్రశంసించారు. మంగళవారం బాలయ్యశాస్త్రి లేఅవుట్ సింధూర ఫంక్షన్ హాల్‌లో ఫ్యామిలీ మెలోడీస్ ఆధ్వర్యాన చెన్నా తిరుమలరావును ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కళాకారుల అభ్యున్నతికి చెన్నా అహర్నిశలు శ్రమిస్తున్నారన్నారు. చెన్నా తిరుమలరావు మాట్లాడుతూ విశాఖ ఉత్సవ్, ద్వారకా బజారు వంటి ప్రభుత్వ కార్యక్రమాల్లో ఇతర రాష్ట్రాల కళాకారుల్ని తెచ్చి ప్రదర్శనలు ఇప్పించడం సరికాదని ఆవేదన వ్యక్తంచేశారు. ప్రతిభావంతులైన ఇక్కడి కళాకారుల్ని ప్రోత్సహించాలని కోరారు. కార్యక్రమంలో ఫ్యామిలీ మెలోడీస్ కన్వీనర్లు శివ నారాయణ, విశ్వప్రసాద్, గాయని కోమలి పాల్గొన్నారు.

ఉచిత ఇసుక విధానాన్ని అమలు చేయాలి

ధర్నాలో మాట్లాడుతున్న రాంబాబు

ప్రజాశక్తి- గాజువాక :ఉచిత ఇసుక పాలసీనికూటమి ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని 76వ వార్డు గాంధీనగర్ సచివాలయం వద్ద భవన నిర్మాణ కార్మికులు సిఐటియు ఆధ్వర్యంలో ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా సిఐటియు నాయకులు ఎం రాంబాబు, డి రమణ మాట్లాడుతూ ఇసుక కొరతతో భవన నిర్మాణ కార్మికులుఆందోళన చెందుతున్నారన్నారు. కూటమి ప్రభుత్వం అధికారానికి రాకముందు యార్డుల్లో పుష్కలంగా ఇసుక నిల్వలు ఉండేవని, మూడు నెలల్లో అంతా ఖాళీ చేసిన నేపథ్యంలో ఆ ఇసుక ఎక్కడికి వెళ్ళిందో చెప్పాలన్నారు. దీనిపై సిఎం చంద్రబాబు, డిప్యూటీ సిఎం పవన్‌కళ్యాణ్ స్పందించి తగు చర్యలు చేపట్టాలని కోరారు. కార్యక్రమంలో మహిళా సంఘం నాయకులు జి.లక్ష్మి, రామచంద్ర నగర్ భవన నిర్మాణ కార్మిక సంఘం సభ్యులు అర్జున్, రాజారావు, త్రినాధరావు, రాము పాల్గొన్నారు.

నేటి నుంచి వైజాగ్ ఓపెన్ గోల్ఫ్ టోర్నీ

మాట్లాడుతున్న గోల్ఫ్ క్లబ్ కార్యదర్శి రాజు

ప్రజాశక్తి - ఆరిలోవ : ప్రతిష్టాత్మక ప్రొఫెషనల్ గోల్ఫ్ టూర్ ఆఫ్ ఇండియా(పిజిటిఐ), విశాఖలోని ఈస్ట్ పాయింట్ గోల్ఫ్ క్లబ్ ఆధ్వర్యంలో ఈ నెల 2 నుంచి 5 వరకు వైజాగ్ ఓపెన్ 2024 పేరుతో గోల్ఫ్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నట్టు ఈస్ట్ పాయింట్ గోల్ఫ్ క్లబ్ కార్యదర్శి ఎంఎస్ఎన్ రాజు తెలిపారు. మంగళవారం ఈస్ట్ పాయింట్ గోల్ఫ్ క్లబ్‌లో విలేకర్లతో మాట్లాడుతూ, టోర్నీ విజేతలకు రూ.కోటి బహుమతిగా అందజేస్తామన్నారు. టోర్నీ నిర్వహణకు హౌస్ వెన్యూ ఈస్ట్ పాయింట్ గోల్ఫ్ క్లబ్, అసోసియేట్ పార్టనర్స్‌గాను, అల్వార్‌దాస్ గ్రూప్, ఎస్ఆర్‌కె ఇన్ఫ్రా, విజయనగర్ బయోటెక్ ప్రైవేట్ లిమిటెడ్, ఎస్ఎల్‌బి వెంచర్స్ సహకారం అందిస్తున్నారన్నారు. దేశంలోని ప్రఖ్యాత గోల్ఫ్ ఆటగాళ్లతో పాటు 15 దేశాల గోల్ఫ్ ఆటగాళ్లుటోర్నీలో పాల్గొంటారన్నారు. ఈ టోర్నీని ప్రఖ్యాత ఛానళ్ల యూరోస్పోర్ట్, ఎబిపి ప్రసారం చేయనున్నట్టు తెలిపారు. ఈ టోర్నీ ద్వారాప్రొఫెషనల్ గోల్ఫ్ ఆటగాళ్లతో కలిసి పోటీ పడే అవకాశాన్ని క్లబ్ ఆటగాళ్లకు దక్కుతుందన్నారు. పిజిటిఐ సిఇఒ ఉత్తమ్ సింగ్ ముండి మట్లాడుతూ రెండోసారి ఈస్ట్ పాయింట్ గోల్ఫ్ క్లబ్‌కు రావడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. కొత్త ఆటగాళ్లకు ప్రత్యేక శిక్షణ ఇస్తున్నామన్నారు.

విలువలతోనే వైద్యవృత్తిలో రాణింపు

గీతం వైద్య విద్యార్థుల 'వైట్‌కోట్' ధారణలో శ్రీభరత్

'వైట్‌కోట్' ధారణలో మాట్లాడుతున్న గీతం అధ్యక్షుడు శ్రీభరత్

ప్రజాశక్తి -మధురవాడ: వైద్యవృత్తిలో రాణించాలంటే అంకితభావం,సామాజిక బాధ్యతతో ఎదగాలని స్వీయ ప్రతిభను పెంచుకోవాలని కృత్రిమ మేధ వంటి సాంకేతికను ఉపయోగించుకోవాలని గీతం అధ్యక్షుడు, ఎంపీ ఎమ్.శ్రీభరత్ అన్నారు. గురువారం గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ అండ్ రీసెర్చ్ (జిమ్‌సర్) వైద్య కళాశాలలో 2024 బ్యాచ్ నూతన ఎంబిబిఎస్ విద్యార్థులకు 'వైట్‌కోట్ ధారణ'లో మాట్లాడుతూ, రానున్న రోజులలో వైద్యరంగంలోకి సాంకేతిక పరిజ్ఞానం కీలక భూమిక పోషించనుందన్నారు. అయితే వృత్తి నైపుణ్యం, మానవ సంబంధాలు, రోగ లక్షణాలను విశ్లేషించి రోగికి మానసిక ధైర్యం చెబుతూ వైద్యులు అందించే చికిత్సకు ప్రత్యామ్నాయం లేదన్నారు. ఒత్తిడికి లోనవకుండా వైద్య విద్యార్థులు వృత్తిలోని నైపుణ్యాలను పెంచుకోవాలని సూచించారు. ఐఎంఎ ఎపి అధ్యక్షుడు డాక్టర్ ఎమ్.జయచంద్రనాయుడు మాట్లాడుతూ వైద్య వృత్తిలోకి ప్రవేశించే వారు నిరంతర విద్యార్థిగా ఉండాలని, విలువలకు ప్రాధాన్యత ఇవ్వాలని, రోగుల పట్ల బాధ్యతగా వ్యవహరించాలన్నారు. విశాఖ సిపి డాక్టర్ శంఖబ్రత బాగ్చీ మాట్లాడుతూ మానవత విలువలు, సమాజం పట్ల బాధ్యతతో వైద్య వృత్తిలోకి ప్రవేశించాలని సూచించారు. కార్యక్రమంలో గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం ఇన్‌ఛార్జ్ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ వై.గౌతమ్‌రావు, జిమ్‌సర్ ప్రో వైస్‌ఛాన్సలర్ డాక్టర్ బి.గీతాంజలి, డీన్ డాక్టర్ ఎస్.పి.రావు, గీతం ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ వసంతకుమార్ పాల్గొన్నారు. వైద్య విద్యార్థులకు సిపి తెల్లకోటును అందజేశారు.

డాక్‌యార్డు ఉద్యోగులకు ప్రత్యామ్నాయ మార్గం చూపాలి



పరిశీలిస్తున్న ఎమ్మెల్యే గణబాబు

ప్రజాశక్తి -గోపాలపట్నం: నేవల్ డాక్‌యార్డ్ విధులకు వచ్చిపోయే ఉద్యోగులు, కార్మికులకు ప్రత్యామ్నాయ మార్గం చూపాలని వారు డిమాండ్ చేశారు. దీనిపై ఆందోళన చెందుతున్న నేపథ్యంలో పశ్చిమ ఎమ్మెల్యే గణబాబు మంగళవారం ఆ ప్రాంతంలో పర్యటించి కార్మికుల సమస్యలను విన్నారు. ఈ సందర్భంగా సర్దార్ వల్లభాయ్ పటేల్ బ్రిడ్జి పునర్నిర్మాణం కారణంగాకాన్వెంట్ జంక్షన్, మేఘన పేట, అశోక పార్క్ నుంచి వచ్చే వేలాది మంది నేవల్ డాక్‌యార్డు ఉద్యోగులు షీలా నగర్ వెళ్లి తిరిగి కృష్ణ గేటుకు రావడం వల్ల అదనంగా 13 కిలోమీటర్లు ప్రయాణించడమే కాకుండా, నిత్యం భారీ వాహనాలతో రద్దీగా ఉండే మార్గంలో తరచూ ప్రమాదాలకు గురవుతున్నారని, ఇటీవల ఒక ఉద్యోగి రోడ్డు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయారన్నారు. ఈ నేపథ్యంలో ప్రత్యామ్నాయంగా ఎన్‌బిసి వద్ద మేఘాద్రి గేటు, అలాగే విజయనగరం గేటు మీదగా నేవల్, డాక్‌యార్డ్ ఉద్యోగుల రాకపోకలకు అనుమతించాలని ఎమ్మెల్యే గణబాబును కోరారు.

డిఆర్‌డిఒ డైరెక్టర్ జనరల్‌గా హరప్రసాద్

ఆర్‌వి.హరప్రసాద్

ప్రజాశక్తి -కరాస: డిఆర్‌డిఒ నూతన డైరెక్టర్ జనరల్‌గా జోధ్‌పూర్ డిఫెన్స్ లాబొరేటరీ డైరెక్టర్ జనరల్ (నేవల్ సిస్టమ్స్ అండ్ మెటీరియల్స్) ఆర్‌వి. హరప్రసాద్ మంగళవారం ఉద్యోగ బాధ్యతలు చేపట్టారు. ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజినీరింగ్‌లో పోస్ట్‌గ్రాడ్యుయేట్ చేసి, హైదరాబాద్‌లోని ఉస్మానియా యూనివర్సిటీ నుంచి మైక్రోవేవ్ అండ్ రాడార్ ఇంజినీరింగ్ డిగ్రీ పొందిన హరప్రసాద్, 1988లో హైదరాబాద్ డిఫెన్స్ ఎలక్ట్రానిక్స్ రీసెర్చ్ లాబొరేటరీ (డిఎల్ఆర్ఎల్)లో చేరాడు. ఇటీవలి వివిధ అధునాతన సిస్టమ్‌లను ట్రెసరీస్‌లకు డెలివరీ చేయడం, ప్రవేశపెట్టడంలో వివిధ హోదాల్లో పనిచేశాడు. 2003-05లో (డిఆర్‌డిఒ థింక్ ట్యాంక్ గ్రూప్ జి ఫాస్ట్ సభ్యుడిగా పనిచేశాడు. 2022 జూలైనుంచి జోధ్‌పూర్‌లోని డిఫెన్స్ లాబొరేటరీ డైరెక్టర్‌గా పనిచేశారు వ్యూహాత్మక ప్రాంతాలలో సాంకేతికతలు, ప్రాజెక్టుల అభివృద్ధిలో కీలకపాత్ర పోషించారు.

కేంద్ర బృందం పర్యటన

పింఛన్లు అందజేస్తున్న కేంద్రబృందం ప్రతినిధులు

ప్రజాశక్తి -ఆనందపురం : మండలంలోని కణమాం, వెల్లంకి గ్రామంలో మంగళవారం కేంద్ర బృందం పర్యటించింది.కణమాం పంచాయతీలో రికార్డులు, ఎన్ఆర్ఇజిఎస్ పనులను పరిశీలించారు.ఉపాధి హామీ నిధులతో చెరువు పూడికతీత పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా పనుల కల్పన, వేతనాల చెల్లింపుపై ఉపాధి కూలీలతో మాట్లాడారు. వెల్లంకిలో సిసి రోడ్డు జల జీవన మిషన్ ఇంటింటి కుళాయిలను పరిశీలించారు. కార్యక్రమంలో కేంద్రబృందం సభ్యులు అనిల్ గైక్వాడ్, అనిల్ నింబోర్కర్, ఎంపిడిఒ డాక్టర్ వి.జానకి, ఎపిడి కె. ఆంజనేయులు, డిఆర్‌డిఎ డిపిఎం వైదేహి, వెల్లంకి సర్పంచ్ ఉప్పాడ లక్ష్మణరావు ఉప సర్పంచ్ శ్రీను, నాయకులు చెన్నా నర్సింగరావు పాల్గొన్నారు.

వృద్ధులకు వైద్యపరీక్షలు

ప్రజాశక్తి -ఆనందపురం: అంతర్జాతీయ వృద్ధుల దినోత్సవం పురస్కరించుకొని మండలంలో శొంఠ్యాం పిహెచ్‌సిలో వృద్ధులకు వైద్యాధికారి బి.రమేష్ ఆధ్వర్యంలో రక్తపోటు, మధుమేహం ఇతర వైద్యపరీక్షలు నిర్వహించారు.కార్యక్రమంలో సిహెచ్ఒ ఎం.ఇందు, ఎంపిహెచ్ఇఒ ఎం పరమేశ్వరరావు, ఆరోగ్య పర్యవేక్షకులు ఈశ్వరరావు, కళ్యాణమ్మ, హెచ్ఐవి సమన్వయకర్త సుజాత, ఆశ వర్కర్ అన్నపూర్ణ, శివశంకరి పాల్గొన్నారు.

పోర్టు చైర్మన్‌తో జియ్యాని భేటీ

పోర్టుచైర్మన్‌ను అభినందిస్తున్న డిప్యూటీ మేయర్ శ్రీధర్

ప్రజాశక్తి- వేపగుంట : విశాఖపట్నం పోర్ట్ అథారిటీ చైర్మన్ మద్దెయ్యాన్ అంగముత్తు తో జివిఎంసి డిప్యూటీ మేయర్ జియ్యాని శ్రీధర్ మంగళవారం భేటీ అయ్యారు. పోర్ట్ అథారిటీ కార్యాలయంలో చైర్మన్‌ను మర్యాద పూర్వకంగా కలిసిన శ్రీధర్, పుష్పగుచ్ఛం అందించారు. ఈ సందర్భంగా నగరంలో దుర్గాపురం, సాకేతపురం, కాకానినగర్, శ్రీహరిపురం ప్రాంతాల్లో పోర్టు అథారిటీ స్థలాల్లో రోడ్డు విస్తరణ, స్థిర నివాసముంటున్న ప్రజల సమస్యలపై చైర్మన్ దృష్టికి తీసుకెళ్లినట్టు శ్రీధర్ తెలిపారు. దీనిపై పోర్టు చైర్మన్ స్పందిస్తూ, త్వరలో ఆయా ప్రాంతాలలో పర్యటించి సమస్యల పరిష్కారానికి తగు చర్యలు తీసుకుంటామని చైర్మన్ తెలిపారని అన్నారు.

ఉత్తరాంధ్ర సమస్యలపై ఎలుగెత్తిన ఏచూరి

సంస్మరణ సభలో వక్తలు

మాట్లాడుతున్న సిపిఎం నేత కోటేశ్వరరావు, వేదికపై ఎమ్మెల్యే కొణతాల, కాంగ్రెస్ నేత సుబ్బన్న, సిపిఎం నేత లోకనాథం తదితరులు

ప్రజాశక్తి -అనకాపల్లి

ఆంధ్రప్రదేశ్ ముఖ్యంగా ఉత్తరాంధ్ర సమస్యలపై అనేక సందర్భాల్లో పార్లమెంటులో ప్రస్తావించిన ఏకైక వ్యక్తి సీతారాం ఏచూరి అని పలువురు వక్తలు పేర్కొన్నారు. సిపిఎం అఖిల భారత ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి సంస్మరణ సభ మంగళవారం అనకాపల్లిలోని విజయ రెసిడెన్సీలో సిపిఎం మండల కన్వీనర్ గంటా శ్రీరామ్ అధ్యక్షతన నిర్వహించారు. సీతారాం ఏచూరి చిత్రపటానికి మాజీ మంత్రి, అనకాపల్లి ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ, మాజీ మంత్రి దాడి వీరభద్రరావు, సిపిఎం జిల్లా కార్యదర్శి కె.లోకనాథం, పలు పార్టీల నాయకులు పూలమాల వేసి నాయకులు నివాళులర్పించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు మీసాల సుబ్బన్న మాట్లాడుతూ ఎమర్జెన్సీ తరువాత కాంగ్రెస్ ఓటమిపాలు అయిందని, అప్పుడు వేలాదిమంది విద్యార్థులతో ఉద్యమించి యూనివర్సిటీకి ఇందిరాగాంధీని రాజీనామా చేయించిన ధీశాలి సీతారాం అని కొనియాడారు. సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జి కోటేశ్వరరావు మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచే ఉద్యమ బాట పట్టి జాతీయ స్థాయి నాయకుడిగా ఎదిగిన సీతారాం ఏచూరి ప్రతి ఒక్కరికి స్ఫూర్తి దాయకమని పేర్కొన్నారు. ఉద్యమాల తో పాటు విద్యార్థుల్లో మేధస్సును నింపే విధంగా ఆయన పని చేశారన్నారు. అందుకే నేడు పార్టీలకు అతీతంగా దేశమంతా ఆయనను కీర్తిస్తున్నాయని చెప్పారు. ఏపీ ఆదివాసి సంఘం గౌరవ సలహాదారు పిఎస్.అజయ్ కుమార్ మాట్లాడుతూ సీతారాం తన జీవిత చరమాంకం వరకు తను నమ్మిన సిపిఎంలో కొనసాగడం గర్వించదగ్గ విషయమన్నారు. సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి రాజాన దొరబాబు మాట్లాడుతూ సీతారాం పరిపూర్ణ వ్యక్తిత్వం గల నాయకుడని పేర్కొన్నారు. ఆప్ నియోజకవర్గ ఇన్చార్జ్ కొణతాల హరినాథ్ బాబు, అనకాపల్లి బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఎం జె వి ఎన్ కుమార్ మాట్లాడుతూ పేద ప్రజల పక్షాన నిలబడేది వామపక్ష పార్టీలే అన్నారు. సీతారాం ఏచూరి లేని లోటు సిపిఎం పార్టీకే కాక దేశానికే తీరని లోటని చెప్పారు. సమావేశంలో సిపిఎం నేత ఆర్.శంకరరావు పలు సంఘాల నాయకులు పాల్గొన్నారు.

16 నుండి జిల్లాలో టెట్ పరీక్షలు

ప్రజాశక్తి- అనకాపల్లి

అక్టోబర్ 16 నుండి 20 వరకు టెట్ పరీక్షలు అనకాపల్లి జిల్లాలో ఒక పరీక్ష కేంద్రంలో జరుగుతాయని జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ తెలిపారు. ఈ పరీక్ష జిల్లాలో ఒకే సెంటర్‌లో రెండు పూటలా ఉదయం 9.30 నుండి 12 వరకు, మధ్యాహ్నం 2.30 నుండి 5 గంటల వరకు జరుగుతాయని పేర్కొన్నారు. ఆన్లైన్‌లో పరీక్ష జరుగుతుందని, 600 మంది అభ్యర్థులు ఈ పరీక్షలకు హాజరు కానున్నారని తెలిపారు. టెట్ పరీక్ష ఏర్పాట్లపై మంగళవారం కలెక్టర్ వెబెక్స్ ద్వారా సమావేశం నిర్వహించి పలు సూచనలు చేసారు. పరీక్ష కేంద్రానికి డిపార్టుమెంటల్ అధికారిగా పరవాడ ఎంఈఓ సాయి శైలజను నియమించారు. పరీక్ష కేంద్రం వద్ద బందోబస్తు, 144 సెక్షన్ విధించాలని పోలీస్ అధికారులకు సూచించారు. ఆన్లైన్ పరీక్ష అయినందున నిరంతర విద్యుత్ సరఫరా పరీక్షా కేంద్రాలకు ఉండేలా చూడాలని విద్యుత్ అధికారులకు సూచించారు. ఆర్.టి.సి బస్సులను కేంద్రాలకు, బస్టాండు, నడపాలని, ప్రతి కేంద్రం వద్ద మెడికల్ క్యాంపు ను ఏర్పాటు చేయాలనీ, హెల్ప్ డెస్క్‌ను డి.ఈ.ఓ కార్యాలయంలో ఏర్పాటు చేస్తున్నట్లు సూచించారు. అభ్యర్థులు సందేహాల కోసం హెల్ప్ డెస్క్ 9441238141, 9490462025, 9177042789 నెంబర్లకు ఫోన్ చేయవచ్చునని తెలిపారు. పరీక్షా కేంద్రానికి ఎలాంటి ఎలక్ట్రానిక్ గ్యాడ్జెట్స్ తీసుకొని రాకూడదని సూచించారు. ఈ సమావేశంలో అడిషనల్ ఎస్పీ ఎం. దేవ ప్రసాద్, జిల్లా విద్యాశాఖ అధికారి వెంకట లక్ష్మమ్మ ఇతర అధికారులు పాల్గొన్నారు.

మృతి చెందిన హోంగార్డు కుటుంబానికి ఎస్పీ బాసట

ప్రజాశక్తి-అనకాపల్లి : స్టీల్ ప్లాంట్‌లో డిప్యూటేషన్‌లో పని చేస్తూ అనారోగ్యంతో మృతి చెందిన హెూంగార్డు పైలా అప్పలనాయుడు కుటుంబాన్ని ఆదుకునే దిశగా ఆయన కుమారుడు శ్రీనివాసుకు మంగళవారం కారుణ్య నియామకం కింద హెూంగార్డుగా నియమిస్తూ ఎస్పీ దీపిక ఉద్యోగ నియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా పోలీసు కార్యాలయంలో మాట్లాడుతూ హెూంగార్డు విధులకు సంబంధించి పోలీసు ఉద్యోగం విలువలను, నేటి సమాజంలో నడుచుకో వలసిన తీరును నియామకపు ఉత్తర్వులు పొందిన వ్యక్తికి వివరించారు. ఉద్యోగంలో చేరే మొదటిరోజు ఎంతటి ఉత్సాహంతో విధులకు హాజరు అవుతారో అదే ఉత్సాహం చివరి వరకు కొనసాగాలని కోరారు.

డ్వాక్రా మహిళలు వ్యాపారవేత్తలుగా ఎదగాలి

ప్రజాశక్తి- దేవరాపల్లి : ప్రతి డ్వాక్రా మహిళ చిరు వ్యాపారవేత్తలుగా ఎదగాలని డిఆర్‌డిఎ పిడి కె.శచీదేవి అన్నారు. స్థానిక వెలుగు కార్యాలయంలో ఆమె మంగళవారం విలేఖరులతో మాట్లాడారు. డ్వాక్రా మహిళలు తయారు చేసే ఉత్పత్తులకు మార్కెటింగ్ సదుపాయం కల్పించడం ద్వారా వారిని వ్యాపారంగంలో అడుగు పెట్టిస్తున్నామని చెప్పారు. ప్రతి మండలం నుంచి మహిళలు తయారు చేసిన కనీసం 10 ఉత్పత్తులను బహిరంగ మార్కెట్లో విక్రయించే విధంగా మార్కెటింగ్ సదుపాయం కల్పిస్తామని తెలిపారు. స్త్రీ నిధి ద్వారా ఇప్పటివరకు 1,91,600 మందికి 98.2 కోట్లు రుణం ఇవ్వగా, ఇప్పటివరకు 98.4శాతం రికవరీ చేసామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా గ్రామంలో చిరుధాన్యాల యూనిట్ పరిశీలన చేశారు. కార్యక్రమంలో వెలుగు ఏపిఎం ప్రభాకర్ రావు పాల్గొన్నారు.

అగ్నివీర్‌కు ఎఎంఎఎల్ విద్యార్థుల ఎంపిక

ప్రజాశక్తి-అనకాపల్లి : స్థానిక ఏఎంఏఎల్ కళాశాల ఎన్‌సిసి ఆర్మీ విభాగానికి చెందిన ఐదుగురు క్యాడెట్స్ అగ్నివీర్‌కు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా సెలెక్ట్ అయిన సీనియర్ అండర్ ఆఫీసర్ పి. మహేంద్ర, జూనియర్ అండర్ ఆఫీసర్ సతీష్, క్యాడెట్స్ కె. రవితేజ, డి.లోకేష్, జి.చందులను కళాశాల మానేజ్మెంట్ అభినందించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ గెల్లా జయబాబు మాట్లాడుతూ మన కళాశాల నుండి ప్రతి సంవత్సరం వివిధ ర్యాలీలలో అనేకమంది క్యాడెట్స్ సెలెక్ట్ అవుతూ ఉంటారని తెలిపారు. కళాశాల కరెస్పాండెంట్ దాడి శ్రీనివాసరావు అగ్నివీర్ కు సెలెక్ట్ వారికి రూ.2000 చొప్పున ఎండోమెంట్ స్కాలర్షిప్‌ను అందించారు. కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ టి. నిరంజన్ కుమార్, సూపరింటెండెంట్ పెంటకోట అనురాధ, ఎన్‌సిసి అధికారులు కెప్టెన్ దాడి జగదీష్, కెప్టెన్ ఏఎస్ఎన్ మూర్తి, ఎన్‌సిసి ఆర్మీ క్యాడెట్స్ పాల్గొన్నారు.

ఘనంగా జాతీయ స్వచ్ఛంద రక్తదాన దినోత్సవం

ప్రతిజ్ఞ చేస్తున్న ఎన్‌టిపిసి అధికారులు

ప్రజాశక్తి- పరవాడ

ఎన్టీపీసీ సింహాద్రిలోని జీవన్ రేఖ హాస్పిటల్‌లో జాతీయ స్వచ్ఛంద రక్తదాన దినోత్సవం మంగళవారం నిర్వహించారు. స్వచ్ఛంద రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. జీఎం ఎస్ జె డేవిడ్ శిబిరాన్ని ప్రారంభించారు. గాజువాక వందే భారత్ బ్లడ్ సెంటర్, ఎన్టీవో సహకారంతో స్వచ్ఛంద రక్తదానంతో ప్రతిజ్ఞ చేయించారు. ఈశిబిరంలో మొత్తం 35 యూనిట్ల రక్తాన్ని దానం చేశారు. కార్యక్రమంలో సింహాద్రి సీఎంఓ కె.విజయ పాల్గొన్నారు.

అనకాపల్లి : జాతీయ రక్తదాన దినోత్సవం సందర్భంగా డైట్ కళాశాల చైర్మన్ దాడి రత్నాకర్ ఆధ్వర్యంలో మంగళవారం మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు. విద్యార్థులు, అధ్యాపకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఎన్.టి.ఆర్ ట్రస్ట్ బ్లడ్ బ్యాంకు సహకారంతో రక్తదానం ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎన్.టి.ఆర్ ట్రస్ట్ బ్లడ్ బ్యాంకు అధికారి సునీత, ఎన్.ఎస్.ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ మోహన్ రావు, డీన్ అడ్మినిస్ట్రేషన్ డాక్టర్ ఈశ్వర రావు, అకాడమిక్ కోఆర్డినేటర్ కృష్ణ నాగ్, విద్యార్థులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

అచ్యుతాపురం : సత్య సాయి భజన మండలి ఆధ్వర్యంలో నేషనల్ వాలంటరీ బ్లడ్ డొనేషన్ డే సందర్భంగా మంగళవారం మైతాన్ ఎల్‌పిజి పరిశ్రమ ఆవరణలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ శిబిరంలో 45 మంది యువకులు స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. రక్తదాన శిబిరాన్ని డిఎంహెచ్వో బాలాజీ పరిశీలించారు. శిబిరాన్ని కంపెనీ ఇన్చార్జి వేణుగోపాలరావు ప్రారంభించారు. అనకాపల్లి ఎన్టీఆర్ బ్లడ్ బ్యాంక్ వైద్య బృందం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ కనకదుర్గ, టెక్నీషియన్ లోకేష్, రమేష్ రక్త సేకరణ చేశారు. ఈ కార్యక్రమంలో సత్య సాయి సేవా సంస్థ ప్రతినిధులు కొసిరెడ్డి అప్పలనాయుడు, కెవి రావు, పైల గోపి, కె ఆది నాగేశ్వరరావు, ఎస్ చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

నేడు మెగా రక్తదాన శిబిరం

వడ్డాది : బుచ్చయ్యపేట మండలం వడ్డాది గ్రామంలో అమ్మ హెల్పింగ్ హార్ట్స్, వివిధ స్వచ్ఛంద సేవా సంస్థల ఆధ్వర్యంలో బుధవారం గాంధీ జయంతి సందర్భంగా స్వచ్ఛంద మెగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. మండలంలోని పలు గ్రామాలలో ఉన్న యువత అంతా కలిసి ఈ రక్తదాన శిబిరాన్ని జయప్రదం చేయాలని కోరారు.

ఎమ్మెల్యే చొరవతో శిథిల రోడ్డుకు మోక్షం

ప్రజాశక్తి -అనకాపల్లి : అనకాపల్లి నుండి విశాఖపట్నంకి వెళ్ళే సుంకర మెట్ట ప్రధాన రహదారి జలగల మదుం దగ్గర పెట్రోల్ బంకుకు ఎదురుగా ఉన్న ప్రధాన రహదారి పెద్దపెద్ద గుంతలు ఏర్పడి వాహన దారులకు తీవ్రమైన ఇబ్బందులకు గురవుతున్నారు. దీనిని గమనించిన అనకాపల్లి శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ బంకు స్థల యజమానులకు సొంత పూచికతులతో ఒప్పించి, జీవీఎంసీ రోడ్ నిర్మాణం చేపట్టేందుకు ఆదేశించారు. పూర్తిస్థాయి నాణ్యతతో శరవేగంగా రోడ్డు పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను, కాంట్రాక్టర్‌ను ఎమ్మెల్యే ఆదేశించారు.

పారిశుద్ధ్య కార్మికులకు దుస్తుల పంపిణీ

ప్రజాశక్తి-అనకాపల్లి : జీవీఎంసీ 84వ వార్డులో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికులకు మంగళవారం ఆ వార్డు కార్పొరేటర్ మాదంశెట్టి చిన్నతల్లి నీలబాబు దుస్తులు పంపిణీ చేశారు. 15 మంది సిబ్బందిలో మగవారికి మూడు జతలు బట్టలు, మూడు చీరలు జాకెట్లు శానిటేషన్ అధికారుల సమక్షంలో పంపిణీ చేశారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు తలారి లక్ష్మీప్రసాద్, చీపురుపల్లి చంద్ర, శానిటేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఆటల పోటీల్లో సత్తా చాటిన విద్యార్థులు

ప్రతిభ చూపిన యలమంచిలి పాఠశాల విద్యార్థులు

ప్రజాశక్తి-యలమంచిలి

అథ్లెటిక్స్ పోటీల్లో జిల్లాస్థాయికి జరిగిన పోటీల్లో స్థానిక స్టేషన్‌రోడ్డు జిల్లా పరిషత్ విద్యార్థులు ప్రతిభ కనబరిచి ఎంపికయ్యారని ఆ పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ మూర్తి తెలిపారు. అచ్యుతాపురంలో జరిగిన ఈ పోటీల్లో నానేపల్లి దుర్గ (800, 400 మీటర్లు), బొద్దపు జగన్ (800 మీటర్లు), చావల హరి (1500 మీటర్లు) పరుగుపందాల్లో పాల్గొని జిల్లా స్థాయి పోటీల్లో స్థానం సంపాదించుకున్నారని పేర్కొన్నారు. విజేత విద్యార్థులను పాఠశాల ఉపాధ్యాయులు అభినందించారు.

బుచ్చయ్యపేట : మండలంలోని గున్నెంపూడి జడ్పీ హైస్కూల్‌కి చెందిన ఐదుగురు విద్యార్థులు నియోజకవర్గ స్థాయి అండర్-14 క్రీడా పోటీల్లో సత్తా చాటారు. చోడవరంలో జరిగిన షార్ట్ పుట్, డిస్క్ త్రో బాలికల విభాగంలో సోమిరెడ్డి నీరజకు ప్రథమ బహుమతి, డిస్క్ త్రోలో మోసూరి విజయకు ద్వితీయ బహుమతి, బాలుర విభాగం డిస్క్ త్రోలో సోమిరెడ్డి గణేష్‌కు ద్వితీయ బహుమతి లభించింది. కబడ్డీ పోటీలకు అల్లం శ్రీధర్ ఎంపికయ్యాడు. వీరిని హెచ్ఎం కెవి నాగేశ్వరరావు, ఉపాధ్యాయులు అభినందించారు.

కోటవురట్ల : రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన క్రీడా పోటీల్లో భాగంగా కోటవురట్ల ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు ఖోఖో, కబడ్డీ వాలీబాల్, బ్యాడ్మింటన్ విభాగాల్లో నియోజకవర్గ స్థాయిలో గెలుపొంది జిల్లా స్థాయికి ఎంపిక అయ్యారు. ఈ మేరకు పిడి గణేష్‌తో పాటు ప్రధానోపాధ్యాయురాలు లక్ష్మి విద్యార్థులను అభినందించారు.

సబ్బవరం : స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సోమవారం జరిగిన జిల్లా స్థాయి అండర్-19 వాలీబాల్ పోటీల్లో సబ్బవరం ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు పి. ప్రసాంతి, ఏ.ఆనంద్, డి.మాతాజీ ప్రతిభ కనబర్చి జిల్లా స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. వారిని ప్రిన్సిపాల్ పి.మురళీధర్, కళాశాల ఇన్చార్జ్ ప్రిన్సిపాల్ పివిఎన్.మూర్తి, ఫిజికల్ డైరెక్టర్ కె రమణారావు కళాశాల సిబ్బంది అభినందించారు.

రగ్బీ పోటీలు ప్రారంభం

బుచ్చయ్యపేట : మండలంలో దిబ్బిడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం జిల్లాస్థాయి రగ్బీ పోటీలు ప్రారంభమయ్యాయి. అండర్ 14, 17 విభాగాలలో పోటీలు నిర్వహించినట్లు ప్రధానోపాధ్యాయులు కె.సత్యారావు, పీడీ కిరణ్ తెలిపారు. ప్రతిభ కనబరాచిన బాలబాలికలను రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక చేయడం జరుగుతుందని చెప్పారు.

బత్తుల తాతయ్యబాబుకు సన్మానం

ప్రజాశక్తి-బుచ్చయ్యపేట : ఎపి హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ నియమితులైన బత్తుల తాతయ్యబాబును మంగళవారం పలు గ్రామాల నుండి నాయకులు, కార్యకర్తలు, అధికారులు వచ్చి పూలమాలల వేసి శాలువాలతో ఘనంగా సన్మానం చేశారు. మండలంలో గల పెదపూడి నుండి అధిక సంఖ్యలో కార్యకర్తలు విచ్చేసి అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు గోకివాడ కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

బత్తుల తాతయ్యబాబును సత్కరిస్తున్న దృశ్యం

ఉచిత ఇసుక హామీ అమలు చేయాలి

సిఐటియు ఆధ్వర్యాన పలు చోట్ల భవన నిర్మాణ కార్మికుల నిరసనలు

ప్రజాశక్తి-కశింకోట

రాష్ట్రంలోని టిడిపి కూటమి ప్రభుత్వం ఉచిత ఇసుక హామీని తక్షణమే అమలు చేయాలని సిఐటియు ఆధ్వర్యంలో మంగళవారం భవన నిర్మాణ కార్మికులు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా నాయకులు డి.శ్రీనివాసరావు మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డును పునరుద్ధరించి సంక్షేమ పథకాలను అమలు చేయాలని కోరారు. కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షులు బి.మహేష్, కార్యదర్శి జి.అప్పలకొండ, డి. సత్యారావు, పి.తాతబ్బాయి, పి.లోవరాజు, ఎం నాగేశ్వరరావు పాల్గొన్నారు.

అచ్యుతాపురం : టిడిపి కూటమి ప్రభుత్వం ఇసుకను ఉచితంగా ఇస్తామని ఇచ్చిన హామీ నెరవేర్చాలని కోరుతూ ఈ నెల 4న శుక్రవారం రాష్ట్రవ్యాప్తంగా తలపెట్టిన ఆందోళన కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఆర్ రాము పిలుపునిచ్చారు. మండలంలోని హరిపాలెం, దోసూరు, అచ్యుతాపురంలో మంగళవారం భవన నిర్మాణ కార్మికులు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇసుక కొరతతో భవన నిర్మాణ కార్మికులు, భవన నిర్మాణ యజమానులు సమస్యలు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఒక ట్రాక్టర్ ఇసుక గత ప్రభుత్వంలో రూ.5000 ఉండగా, ప్రస్తుత కూటమి ప్రభుత్వంలో రూ.12 వేలు ధర పలుకుతుందని, అయినా కూడా దొరకటం లేదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మికులు కూండ్రపు రాజు, శ్రీను, రమేష్ రాజు, రాజాన అప్పలనాయుడు, బాబురావు, హరి, వసంత, తదితరులు పాల్గొన్నారు.

రాంబిల్లి : మండలంలో పెద్ద కలవలపల్లి, రాంబిల్లి గ్రామాలలో సిఐటియు ఆధ్వర్యంలో భవన నిర్మాణ కార్మికులు మంగళవారం నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు జి దేవుడు నాయుడు మాట్లాడుతూ గత నాలుగు నెలలుగా ఇసుక లేక నిర్మాణ కార్మికుల అనేక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం వస్తే ఉచిత ఇసుక అందించి కార్మికులకు చేతినిండా పని కల్పిస్తామని చెప్పారని, కాని నేడు వైసిపి ప్రభుత్వం కన్నా ఇసుక రేటు అదనంగా పెంచి అమ్ముతున్నారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ సిహెచ్ రామకృష్ణ, శ్రీ దుర్గాంబికా భవన నిర్మాణ సంఘం అధ్యక్షులు ఎస్ రాంబాబు, కొత్తమ్మ తల్లి భవన నిర్మాణ సంఘం అధ్యక్షులు రాము, చిన్న కలవలపల్లి గ్రామ సర్పంచ్ వై శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.

రాంబిల్లిలో నిరసన తెలుపుతున్న భవన నిర్మాణ కార్మికులు

సింగపూర్ ఎయిర్‌లైన్స్‌తో ఎస్‌బిఐ భాగస్వామ్యం

ప్రజాశక్తి -ఎంవిపి కాలనీ : సింగపూర్ ఎయిర్‌లైన్స్ లిమిటెడ్ భాగస్వామ్యంతో మంగళవారం క్రిస్‌ఫ్లైయర్ ఎస్‌బిఐ కార్డ్‌ను ప్రారంభించారు. ట్రావెల్‌కు సంబంధించిన కో-బ్రాండెడ్ క్రెడిట్ కార్డ్ సూపర్-ప్రీమియం కార్డ్ హోల్డర్లకు అనుకూలంగా రూపొందించారు. విశాఖలోని ఎస్‌బిఐ కార్యాలయంలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఎస్‌బిఐ కార్డ్ ప్రతినిధి అభిజిత్ చక్రవర్తి మాట్లాడుతూ, కొత్తగా ప్రారంభించిన క్రిస్‌ఫ్లైయర్ ఎస్‌బిఐ క్రెడిట్ కార్డ్, క్రిస్‌ఫ్లైయర్ ఎస్‌బిఐ కార్డ్ అపెక్స్ రెండు వేరియంట్లలో అందుబాటులో ఉంటాయని వివరించారు. కార్డ్ హోల్డర్లు సంవత్సరానికి రూ.80 వేలు అంతకంటే ఎక్కువ క్రిస్‌ఫ్లైయర్ పాయింట్స్ సంపాదించవచ్చని తెలిపారు.

జీతాలు ఇవ్వకపోవడంపై వివోఎల ధర్నా

ప్రజాశక్తి- కె.కోటపాడు : మండలంలో 56 మంది వివోఏలు పనిచేస్తుండగా వారిలో పదిమందికి జీతాలు ఇవ్వకపోవడం అన్యాయమని స్థానిక వెలుగు కార్యాలయంలో మంగళవారం ధర్నా నిర్వహించారు. దీనిపై ఏపిఎం సీసీలు సరైన సమాధానం ఇవ్వకుండా నిర్లక్ష్యంగా వెళ్లిపోయారని వారు ఆరోపించారు. అనంతరం ఎంపీడీవోకు వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో వివోఏలు కే సత్యం, ఆరిపాక చిన్నమ్ములు, సిహెచ్ సత్యవతి, బివి.రమ, పి మాధవి, ఎన్ మమత, సూరిశెట్టి జయలక్ష్మి, కే లక్ష్మి తదితరులు పాల్గొన్నారు

డ్రోన్ కెమెరాలు ఎగురవేస్తే సీజ్ చేస్తాం

ప్రజాశక్తి -అచ్యుతాపురం : అనుమతి లేకుండా డ్రోన్ కెమెరా ఎగరవేస్తే సీజ్ చేస్తామని అచ్యుతాపురం సర్కిల్ ఇన్స్పెక్టర్ నమ్మి గణేష్ అన్నారు. అచ్యుతాపురం పోలీస్ స్టేషన్ ఆవరణలో మంగళవారం మండలంలో ఫోటోగ్రఫీ వీడియోగ్రఫీ యూనియన్ సభ్యులతో ఆయన సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ డ్రోన్ కెమెరా ఉపయోగించవలసి వస్తే ముందుగా పోలీస్ స్టేషన్‌లో అనుమతి పొందాలని సూచించారు. ఈ సమావేశంలో అచ్యుతాపురం సంఘం నాయకులు ధర్మిరెడ్డి చిరంజీవి, దుడ్డి మహాలక్ష్మి నాయుడు, పెదపాటి త్రినాధరావు నాగిరెడ్డి కళ్యాణం, రాజాన అప్పారావు డ్రీమ్స్ రాజు తదితరులు పాల్గొన్నారు.

చిత్రలేఖనం పోటీల్లో కొత్తపేట విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి - యలమంచిలి : కాకినాడకు చెందిన క్రియేటివ్ హార్ట్స్ ఆకాడమీ ఫర్ ఫైన్ ఆర్ట్స్ సంస్థవారు ఇటీవల రాష్ట్రస్థాయి చిత్రలేఖన పోటీలు నిర్వహించగా, అందులో స్థానిక కొత్తపేట హైస్కూలు విద్యార్థులు ప్రతిభ కనబర్చారు. పాఠశాలకు చెందిన ఎస్.శ్యామ్ (ప్రథమ), జి రాహుల్(ద్వితీయ), ఎం అనంత్ (తృతీయ) బహుమతులు సాధించడం పట్ల స్థానిక పాఠశాల విద్యార్థులను ఉపాధ్యాయులు అభినందించారు. ప్రధానోపాధ్యాయులు వైవి రమణ, డ్రాయింగ్ టీచరు సిహెచ్ రాజేశ్వరి విద్యార్థులకు సర్టిఫికేట్లు అందజేశారు.

ఉచితంగా పుస్తకాలు పంపిణీ

ప్రజాశక్తి - యలమంచిలి : మండలంలోని జంపపాలెం జిల్లా పరిషత్ హైస్కూల్లో మంగళవారం నోటు పుస్తకాలు, స్టడీ మెటీరియల్ ఉచిత పంపిణీ చేశారు. ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్ విద్యార్థులకు లయన్స్ క్లబ్ వారు వితరణ చేసిన నోటు పుస్తకాలు, స్టడీ మెటీరియల్‌ను 136 మంది విద్యార్థులకు అందజేశారు. కార్యక్రమంలో హైస్కూలు హెచ్‌ఎం ఎవిహెచ్ శాస్త్రి, లయన్స్ క్లబ్ ప్రతినిధి బండారు బంగారుశెట్టి, డాక్టర్ కె.శంకరగిరి, కట్టా సుబ్రహ్మణ్యం, ఆంజనేయులు, డివిబి రాజు, సర్పంచ్ ఎస్.నాయుడు, ఎస్‌ఎంసి చైర్మన్ ఎస్ కనకారావు, ఉపాధ్యాయులు బొడ్డేడ సత్యనారాయణ, నాగరాజు, కె.ఆర్.నాయుడు, సుధాకర్, శివ, శ్రీను, సుబ్బారావు, చిట్టిరాజు, కృష్ణారావు పాల్గొన్నారు.

సిఎం రిలీఫ్ ఫండ్‌కు రూ.23వేలు అందజేత

ప్రజాశక్తి -కశింకోట : విజయవాడ వరద బాధితుల సహాయం కోసం తాళ్ళపాలెం హైస్కూల్ విద్యార్థులు రూ.23,500 సేకరించారు. ఈ మొత్తాన్ని సిఎం రిలీఫ్ ఫండ్‌కు మంగళవారం కూటమి నాయకులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నాగయమ్మ, డాక్టర్ గల్లారాజు, కర్రి గోవిందా, స్కూల్ చైర్మన్ కరణం శ్రీను వాసరావు ఉపాధ్యాయులు, పాల్గొన్నారు.

సిఎం రిలీఫ్ ఫండ్‌కు ఆర్థిక సాయం అందిస్తున్న విద్యార్థులు

నాణ్యమైన పంటల వైపు రైతులను ప్రోత్సహించాలి

జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్

పంటలను పరిశీలిస్తున్న కలెక్టర్ విజయ కృష్ణన్

ప్రజాశక్తి-సబ్బవరం

రైతులు ఆరోగ్యవంతమైన నాణ్యమైన పంటలు పండించే దిశగా వ్యవసాయాధికారులు రైతులను ప్రోత్సహించాలని అనకాపల్లి జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్ ఆదేశించారు. మండలంలోని తవ్వవానిపాలెం గ్రామంలో వరి పొలాలకు సంబంధించి చేసినటువంటి ఈ-పంటను, పంట నమోదు కార్యక్రమాన్ని సూపర్ వైజరీ చెకింగ్ కొరకు గ్రామంలోని నిర్దేశిత సర్వే నెంబర్‌లో గల వరి పంటను ఆమె పరిశీలించారు. సంబంధిత రైతు డెక్కా సన్నిబాబు పొలాన్ని సందర్శించి ఈ- పంట లో గల వివరాలను పరిశీలించారు. రైతులు పంట నమోదు కార్యక్రమాన్ని విధిగా చేయించుకోవాలని ఆమె సూచించారు. అనంతరం ఆమె రైతులతో ముఖాముఖీ గా మాట్లాడి గ్రామ వ్యవసాయ అధికారుల పనితీరు, రైతు సేవా కేంద్రాల ద్వారా రైతులకు అందుతున్న ఎరువులు, విత్తనాల లభ్యతలను అడిగి తెలుసుకొని సంతృప్తి వ్యక్తం చేసారు. అనంతరం చిన్నయ్యపాలెం కూరగాయలు పండించే రైతులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి బి. మోహన్ రావు, వ్యవసాయ సహాయ సంచాలకులు ఎం.రామారావు, స్థానిక వ్యవసాయ అధికారి పోతల సత్యనారాయణ, ఏఈఓ బాలరాజు, వీఏఏ లావణ్య, తవ్వవానిపాలెం సర్పంచ్ బోకం స్వామి నాయుడు, డిటి సిహెచ్ అప్పారావు, ఆర్ఐ వీరయ్య, వీఆర్వోలు, టెక్నికల్ ఏఓ విటల్ కిషోర్ పాల్గొన్నారు.

భవన నిర్మాణ కార్మికులు పేర్లు నమోదు చేసుకోవాలి

ప్రజాశక్తి-కె.కోటపాడు : 18 నుండి 59 సంవత్సరాల లోపు భవన నిర్మాణ కార్మికులందరూ కార్మిక శాఖ వద్ద తమ పేర్లు నమోదు చేసుకోవాలని చోడవరం సహాయ కార్మిక శాఖ అధికారి పి సూర్యనారాయణ కోరారు. మంగళవారం స్థానిక విశాఖ డెయిరీ పాల కేంద్రం ఆవరణలో భవన నిర్మాణ కార్మికులతో సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ శ్రమ కార్డు ద్వారా ప్రమాద బీమా కూడా పొందవచ్చని చెప్పారు. కార్యక్రమంలో అభయాంజనేయ భవన నిర్మాణ కార్మికుల సంఘం అధ్యక్షుడు బత్తి లక్ష్మణ, సంఘం సభ్యులు మళ్ళీశ్వరరావు బండారు గంగరాజు, లగుడు నాన్న బాబు, సూరిశెట్టి కుమార్, సమ్మెంగ మణికుమార్, పల్ల శ్రీను, మొల్లి రమణ పాల్గొన్నారు.

కార్మికులకు కనీస వేతనం అమలుచేయాలి

ప్రజాశక్తి- అనకాపల్లి : జిల్లాలో వివిధ ప్రభుత్వ ఆసుపత్రుల్లో పని చేస్తున్న శానిటేషన్, సెక్యూరిటీ, పెస్ట్ కంట్రోల్, సూపర్ వైజర్ కార్మికులు ప్రభుత్వం జీవో ప్రకారం కనీస వేతనం అమలు జరిగే చర్యలు తీసుకోవాలని ఆంధ్రప్రదేశ్ మెడికల్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కోన లక్ష్మణ కోరారు. స్థానిక జనసేన కార్యాలయంలో మంగళవారం అనకాపల్లి శాసనసభ్యులు కొణతాల రామకృష్ణకు వినతిపత్రం సమర్పించారు. దీనిపై స్పందించిన ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ అధికారులు మాట్లాడి పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో వెంకట లక్ష్మి, నాగ మణి,ఎస్. సంతోష్, ఎన్ వర ప్రసాద్, కిరణ్, గౌతమ్ రెడ్డి, రామకృష్ణ, అడవి రాజు,బి ఎల్. రాజు పాల్గొన్నారు.

అన్ని పాఠశాలలు దసరా సెలవులు పాటించాలి

ప్రజాశక్తి-అనకాపల్లి : అనకాపల్లి జిల్లాలోని అన్ని యాజమాన్యాల పాఠశాలలు దసరా సెలవులను రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలను అనుసరించి ఈ నెల 3వ తేదీ నుండి నుండి 13 వరకు ఖచ్చితంగా పాటించాల్సిందేనని ఏపి రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు గొండు సీతారాం మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సెలవులు అమలులో ఎవరికీ ఎటువంటి మినహాయింపులు ఉండబోవన్నారు. ఆ రోజుల్లో పాఠశాలలు నిర్వహించే వాటి వివరాలు apscpcr2018@gmail.com మెయిల్ ద్వారా తెలియజేయాలని కోరారు.

పారిశుద్ధ్య కార్మికులకు సన్మానం

ప్రజాశక్తి-వడ్డాది : స్వచ్ఛత హీ సేవా కార్యక్రమంలో భాగంగా గాంధీ జయంతి సందర్భంగా వడ్డాది మెయిన్ పాఠశాలలో పనిచేస్తున్న పారిశుధ్య కార్మికులు బిళ్ళకుర్తి కొండమ్మను పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆమెకు రూ.2000 నగదు బహుమతి అందించారు. కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షులు దొండ నరేష్, పాఠశాల ఎస్ఎంసి చైర్మన్ తురాయి మనోహర్, ఎస్ఎంసి చైర్మన్ దొండ రమేష్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు టీవీ శేషగిరిరావు తదితరులు పాల్గొన్నారు.

వృద్ధులకు దుప్పట్లు పంపిణీ

ప్రజాశక్తి- కశింకోట : మండలంలోని బయ్యవరం సన్నీ యూత్ క్లబ్ ఆధ్వర్యంలో మంగళవారం వృద్ధుల దినోత్సవంలో భాగంగా 100 మందికి దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో క్లబ్ ప్రతినిధులు అగ్గాల శ్రీనివాసరావు, కోర్రప్రోలు వెంకటేశ్వరరావు, గుళ్లిపల్లి దుర్గ ప్రసాద్, గొన్న అదిరాజు, ఉపాధ్యాయులు వై.శ్రీనివాసరావు, సనేడ గజ్జాలు పాల్గొన్నారు. తాళ్ళపాలెం ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో వృద్ధులు దినోత్సవ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో వైద్యులు యు.రమేష్, సిబ్బంది ప్రసాద్, సుబ్బారావు, నర్సింహారావు, సత్యనారాయణ పాల్గొన్నారు.

పాఠశాల విద్యార్థులకు వితరణ

ప్రజాశక్తి - బుచ్చయ్యపేట : మండలంలో గల పోలేపల్లి ప్రాథమిక పాఠశాలలో స్కూల్ చైర్మన్ సీతా నాయుడుబాబు తన సొంత నిధులతో పాఠశాలలో చదువుతున్న 50 మంది విద్యార్థులకు అవసరమైన యూనిఫామ్, బెల్టులు, గుర్తింపు కార్డు, స్టీల్ వాటర్ బాటిల్‌లను అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ సీత బుజ్జి, హెచ్ఎం పి.సిహెచ్ పాత్రుడు ఎమ్ఈఓ -2 బుద్ధా కాశీ విశ్వేశ్వరరావు, సి అర్నా, పి గొలుకొండ శ్రీను పాల్గొన్నారు.

గాంధీయిజంపై అవగాహన

ప్రజాశక్తి -బుచ్చయ్యపేట : మండలంలోని కందిపూడి గ్రామ ప్రాథమికోన్నత పాఠశాలలో గాంధీయిజంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అక్టోబర్ 2 వ తేదీ గాంధీ జయంతిని పురస్కరించుకుని పాఠశాల విద్యార్థినీ విద్యార్థులచే గాంధీయిజం అన్న నినాదంతో మహాత్ముని సిద్ధాంతాలను విద్యార్థుల ద్వారా ప్రజల్లోకి తీసుకువెళ్లాలన్న ఉద్దేశ్యంతో మంగళవారం ఈ కార్యక్రమం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ఎంఇఓ -2 కాశీ విశ్వేశ్వరరావు, దిబ్బిడి హైస్కూల్ హెచ్ఎం కె సత్యారావు, ఏపిటీఎఫ్ నాయకులు ఎస్. దుర్గాప్రసాద్, శబి దేముడుబాబు, బి. శేషు కుమార్, సిహెచ్ మధుకృష్ణ, దుర్గా, ఉపాధ్యాయులు అనురాధ, శివాజీ, శ్రీను పాల్గొన్నారు.

ఎస్ఎంసి చైర్మన్ ప్రమాణ స్వీకారం

ప్రజాశక్తి -బుచ్చయ్యపేట : మండలంలో గల పెదపూడి ప్రాథమిక పాఠశాల మేనేజ్‌మెంట్ కమిటీ చైర్మన్‌గా ఉండా రమణ, సభ్యులు మంగళవారం పాఠశాలలో ప్రమాణ స్వీకారం చేసారు. ఈ సందర్భంగా టిడిపి మండల పార్టీ అధ్యక్షుడు కోటేశ్వరరావు గ్రామస్తులు వారిని అభినందించారు.

నేడు ఉత్తరాంధ్ర మెగా శాఖాహార సద్భావన ర్యాలీ

ప్రజాశక్తి-అనకాపల్లి : మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా అనకాపల్లి పిరమిడ్ స్పిరిచువల్ సొసైటీ ఆధ్వర్యంలో బుధవారం ఉత్తరాంధ్ర మెగా శాఖాహార సద్భావన ర్యాలీని నిర్వహిస్తున్నట్లు సొసైటీ నిర్వాహకులు తెలిపారు. స్థానిక సిఐటియు కార్యాలయంలో సద్భావన ర్యాలీ కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ ర్యాలీ గవరపాలెం గౌరీ సంఘం పార్కు సెంటర్ నుంచి ప్రారంభమై పట్టణ పురవీధుల్లో శాఖాహార ప్రాముఖ్యతను తెలియజేస్తూ ర్యాలీ నిర్వహిస్తామన్నారు. కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షులు ప్రకాష్, కార్యదర్శి శృతి బాల, ఉపాధ్యక్షులు వీరభద్రరావు, అనిల్, లక్ష్మీ రాజ్యం, సునీత, శశికళ, ప్రభాకర్, నర్సింగరావు, శివకుమార్ పాల్గొన్నారు.

వరిలో సస్యరక్షణ చర్యలు చేపట్టాలి

-పొలం పిలుస్తోందిలో వ్యవసాయ అధికారులు

మాట్లాడుతున్న ఎఒ రూప

ప్రజాశక్తి - కొత్తకోట:రావికమతం మండలం మత్స్యవానిపాలెం, జెడ్.బెన్నవరం గ్రామాలలో మంగళవారం వ్యవసాయాధికారిణి రూప ఆధ్వర్యంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏవో రూప మాట్లాడుతూ, వ్యవసాయం లాభసాటిగా మారాలంటే ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం పై అవగాహన పెంచుకోవాలని సూచించారు. కృషి విజ్ఞాన కేంద్రం ప్రోగ్రామ్ కో ఆర్డినేటర్ ఎన్.రాజ్ కుమార్, శాస్త్రవేత సత్తిబాబులు వరి పంటలో వచ్చే తెగుళ్ల నివారణ చర్యలు కూరగాయలు, పూలసాగుపై వివరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్లు గణేష్, రామలక్ష్మి పాల్గొన్నారు.

మాడుగుల: వరిలో సస్యరక్షణ చర్యలు చేపట్టాలని మండల వ్యవసాయ అధికారి వాసుదేవరావు సూచించారు. మంగళవారం మాడుగుల మండలం వీరనారాయణం, గొటివాడ గ్రామాలలో పొలం పిలుస్తోంది" కార్యక్రమంలో పాల్గొని వరి పొలాలను సందర్శించారు. సస్యరక్షణ చర్యలపై రైతులకు అవగాహన అవగాహన కల్పించారు. వరి పంటకు పాముపొడ తెగులు అధికంగా ఉందని, దీని నివారణకు ప్రొపికొనజోల్ మందును లీటరు నీటికి ఒక మిల్లీ లీటరు చొప్పున కలిపి పిచికారీ చేయాలన్నారు. ఈ కార్యక్రమాలో మండల వ్యవసాయ అధికారి హెచ్. వాసుదేవరావు, ఉద్యాన శాఖ అధికారి భాను పుష్ప లీలావతి, పసు వైద్యాధికారి లక్ష్మణ్, ఎంపీటీసీ సభ్యులు దాడి సూరకర్ణం పాల్గొన్నారు.

గొలుగొండ:మండలంలోని అమ్మపేట, చీడిగుమ్మల పంచాయతీ పొలం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎండిఎటి శ్రీదేవి, వ్యవసాయ అధికారి సుధారాణి సిబ్బంది పాల్గొన్నారు.

నక్కపల్లి:వ్యవసాయ సాగులో సమగ్ర యాజమాన్య పద్ధతులను పాటించడంతో నాణ్యమైన దిగుబడి లభిస్తుందని వ్యవసాయ శాస్త్రవేత్త బి నాగేంద్ర ప్రసాద్ అన్నారు .మండలంలోని వ్యవసాయ అధికారి ఉమా ప్రసాద్ ఆధ్వర్యంలో మంగళవారం దేవవరం, చిన్నదొడ్డిగల్లు గ్రామాల్లో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. గ్రామ వ్యవసాయ సహాయకులు నాయుడు, కృష్ణమోహన్, వ్యవసాయ విస్తరణ అధికారి సత్యనారాయణ పాల్గొన్నారు.

యలమంచిలిమండలంలోని గుండ్రుబిల్లి గ్రామంలో మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని వ్యవసాయశాఖ నిర్వహించింది. వ్యవసాయ సహాయ సంచాలకులు బి.ప్రభాకర్ మాట్లాడారు. గుండ్రుబిల్లి, పులపర్తి సర్పంచ్లు అప్పారావు, కొండబాబు, సూరేశ్వరరావు, దేముడు, మార్కెట్ కమిటీ లక్ష్మణ్, రైతులు రాంబాబు, వాసు, సింహాచలం పాల్గొన్నారు.

దేవరాపల్లి : మండలంలోని దేవరాపల్లి, రైవాడ గ్రామాల్లో మండల వ్యవసాయాధికారి ఎల్వై కాంతమ్మ ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన వ్యవసాయక సహాయక సంచాలకులు సిహెచ్ రవీంద్రనాథ్ నూతన వ్యవసాయ విధానాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కిలపర్తి భాస్కరరావు, సర్పంచ్ సబ్బవరపు పెంటమ్మ, ఎంపీటీసీ మొల్లి కృష్ణమూర్తి, రైవాడ సర్పంచ్ చల్లా లక్ష్మీ నాయుడు, టీడీపీ మాజీ సర్పంచ్ చల్లా నానాజీ పాల్గొన్నారు.

పద్మనాభం: మండలంలోని అనంతవరం పంచాయతీ గొల్లలపాలెం, బాంధవపురంలో ఎఒ ఎంవి.చలం ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఖరీఫ్ వరిలో తెగుళ్ల, చీడపీడలకు సస్యరక్షణ చర్యలు, ఎరువులపై వివరించారు. . ఎఇఒ శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఆనందపురం : మండలంలోని శొంఠ్యాం, మామిడిలోవ గ్రామాల్లో ఎ.ఒ.సంధ్య రత్నప్రభ పొలం పిలుస్తోంది నిర్వహించారు.. ప్రకృతి వ్యవసాయ విధానంలో సాగు, సస్యరక్షణపై సంబంధిత అధికారి శ్రీనివాస చక్రవర్తి వివరించారు. శొంఠ్యాం అగ్రికల్చర్ అసిస్టెంట్ కె.వినూత్న పాల్గొన్నారు.

రైతు బాగుంటేనే సమాజ శ్రేయస్సు

-కలెక్టర్ హరేంధిర ప్రసాద్

ప్రజాశక్తి- తగరపువలస : రైతు బాగుంటేనే సమాజం బాగుంటుందని జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్ అన్నారు. మంగళవారం మండలం రాజుల తాళ్లవలస గ్రామంలో 'పొలం పిలుస్తోంది'లో మాట్లాడుతూ, వ్యవసాయ, అనుబంధ రంగాల్లో తక్కువ పెట్టుబడులతో అధికాదాయం సాధించడమే ఈ కార్యాక్రమం లక్ష్యమన్నారు. రైతుల వద్దకు వెళ్లి వారి సమస్యలను తెలుసుకుని పరిష్కరించాలన్నారు. ఇ క్రాప్లో నమోదైన వివరాల ఆధారంగా క్షేత్రస్థాయిలో పంటలను పరిశీలించారు.కార్యక్రమంలో వ్యవసాయ, పశుసంవర్ధక శాఖ జిల్లా అధికారులు కె అప్పలస్వామి, రామకృష్ణ, మైక్రోఇరిగేషన్ పిడి మన్మధరావు, చెరకు పరిశోధన కేంద్రం శాస్త్ర వేత్త తమ్మినేని శ్రీలత, ఎడిఎలు బొడ్డేపల్లి విజయప్రసాద్, చదువుల సుబ్రమణ్యం, ఎఒ బి శివకోమలి, తహశీల్దార్ పి రామారావు, జెడ్పిటిసి గాడు వెంకటప్పడు, టిడిపి మండల అధ్యక్షులు డిఎవిన్ రాజు, బిఎస్ఎన్ రాజు పాల్గొన్నారు

ఆలయ అధికారులతో చర్చిస్తున్న రాజేష్

దసరా ఉత్సవాలకు సన్నాహాలు

ప్రజాశక్తి-నర్సీపట్నం టౌన్ స్థానిక దుర్గామల్లేశ్వర స్వామి దేవస్థానంలో దేవి శరన్నవరాత్రి మహోత్సవాలను నిర్వహించేందుకు ఆలయ కమిటీ సన్నాహాలు చేస్తుంది. నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరగనున్నాయని వార్డ్ కౌన్సిలర్ చింతకాయల రాజేష్ తెలిపారు. మంగళవారం ఆలయ కమిటీని కలిసి ఉత్సవాల ఏర్పాట్లపై సమీక్షించారు. ఈనెల 3 ఈ ఉత్సవాలు ప్రారంభం కానున్నాయని దేవదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ సుధారాణి తెలిపారు. అమ్మవారి చీరల వేలం పాటను సంవత్సరానికి గాను లక్ష 80 వేలకు ప్రగడ సత్తిబాబు దక్కించుకున్నట్లు ఈవో సాంబశివరావు ప్రకటించారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా చూడాలని, అన్ని ఏర్పాట్లను దగ్గరుండి పర్యవేక్షించాలని దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ సుధారాణికి కౌన్సిలర్ రాజేష్ కోరారు.ఆలయ ప్రధాన అర్చకులు నరసింహమూర్తి మాట్లాడుతూ, ప్రతిరోజు ఉదయం, సాయంత్రం అమ్మవారికి సామూహిక లక్ష కుంకుమార్చన నిర్వహిస్తామని తెలిపారు. ఆర్.టి.సి. కాంప్లెక్స్ ఆవరణలో అన్నప్రసాద వితరణ జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

దసరా వేడుకల్లో విద్యార్థులు

శ్రీ దుర్గా శాంతినికేతన్ కిడ్స్లో దసరా వేడుకలు

ప్రజాశక్తి -నర్సీపట్నం టౌన్: స్థానిక శారదా నగర్ శ్రీ దుర్గా శాంతినికేతన్ కిడ్స్ క్యాంపస్లో దసరా వేడుకలు ఘనంగా నిర్వహించారు. ప్రత్యేకంగా బొమ్మల కొలువు ఏర్పాటు చేశారు. బొమ్మల కొలువులోని దుర్గామాత విగ్రహానికి చిన్నారులు పూజలు నిర్వహించి తమ భక్తిని చాటుకున్నారు. వివిధ వేషధారణలలో చిన్నారులు అలరించారు. దుర్గామాతను కీర్తిస్తూ చిన్నారులు చేసిన నృత్యం అబ్బురపరిచింది. ప్రఖ్యాత జ్యోతిష్య పండితుడు బాబూరావు మాస్టారును స్కూల్ కరస్పాండెంట్ శిరీష రాణి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా బాబూరావు మాస్టర్ మాట్లాడుతూ, చిన్నారులకు దసరా పండుగ ప్రాముఖ్యతను తెలియజేసేందుకు అమ్మవారి వేషధారణలు చేయించడమే కాక బొమ్మల కొలువును ఏర్పాటు చేయడం హర్షించదగ్గ విషయమన్నారు. కార్యక్రమంలో స్కూల్ కరస్పాండెంట్ జె.శిరీషా రాణి, స్కూల్ టీచర్లు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

పూల కుండీని ఇస్తున్న నాయకులు

నిధులు సక్రమంగా ఖర్చు చేయాలి

ప్రజాశక్తి -నర్సీపట్నం టౌన్: పంచాయతీలకు విడుదల చేసిన నిధులు సక్రమంగా ఖర్చు చేయాలని చెట్టుపల్లి గ్రామస్తులు మంగళవారం తహసిల్దార్ ఎల్ రామారావును, ఎంపీడీవో ఉషాశ్రీ కోరారు. ఈ మేరకు మర్యాదపూర్వకంగా కలిశారు. పంచాయతీ లో సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ విశాఖ ఉమ్మడి జిల్లా ఉపాధ్యక్షులు పూడి చక్రవర్తి, కాపు సంఘం అధ్యక్షులు రమణ, రెల్లిహక్కుల రిజర్వేషన్ పోరాట సమితి అధ్యక్షులు ఎర్రం శెట్టి పాపారావు, ట్రేడ్ యూనియన్ నాయకులు మోపాడ సత్య ప్రసాద్, భవన నిర్మాణ కార్మిక అధ్యక్షులు పసుపులేటి అప్పలనాయుడు పాల్గొన్నారు.

రోడ్డుపై నీరు చేరకుండా కాలువల ఏర్పాటు

ప్రజాశక్తి -కొత్తకోట:రావికమతం మండలం కొత్తకోట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సమీపంలో బి ఎన్ రోడ్డులో మంగళవారం మరో భారీ వాహనం గోతిలో కూరుకు పోయింది. భారీ వాహనం కావడంతో సుమారు రెండు గంటల పాటు ట్రాఫిక్ కి తీవ్ర అంత రాయం కలిగింది. నర్సీపట్నం -చోడవరం రోడ్డు వాహనాలు రాక పోకలు నిలిచి పోయాయి. సమస్య తెలుసుకున్న కొత్తకోట ఎస్సై శ్రీనివాస్ పంచాయతీ సర్పంచ్, ఉప సర్పంచ్ లోవరాజు, దేవ తదితరులు అక్కడకు చేరుకొని సమస్య పరిష్కారానికి చొరవ చూపారు. జేసీబీ ఏర్పాటు చేసి ఇరు వైపులా కాలవ తీసి రోడ్డు లో నీరు నిల్వ లేకుండా చేసి గోతిలో మట్టి వేయించారు. వాహనాలు రాకపోకలు సాగేలా చర్యలు చేపట్టారు..

అంకితభావంతో పనిచేస్తే గుర్తింపు

ప్రజాశక్తి -కొత్తకోట:అంకిత భావంతో పనిచేస్తే పదవి విరమణ తరువాత కూడా మంచి గుర్తింపు ఉంటుం దని మాజీ ఉపాధ్యాయ ఎంఎల్సీ గాదె శ్రీనివాసుల నాయుడు, పిఆర్టియు జిల్లా అధ్యక్షులు డిజి నాధ్ అన్నారు. రావికమతం మండలం జెడ్.కొత్తపట్నం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల స్కూల్ అసిస్టెంట్ రొంగలి దేముడుబాబు పదవి విరమణ సన్మాన సభను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, విధి నిర్వహణలో సమయపాలన, నిబద్ధత, కార్యదక్షిత పాటిస్తే మంచి గుర్తింపు ఉంటుందన్నారు. పాఠశాల హెచ్ఎం కృష్ణ కుమారి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి సీనియర్ నాయకులు బాబులు, రావికమతం, రోలుగుంట ఎంఈవోలు బ్రహ్మజీ, జగ్గారావు, పి ఆర్ టి యూ రాష్ట్ర కార్యదర్శి జిపియస్ నాయుడు, పి ఆర్ టి యూ మండల కమిటీ వీరప్రకాష్, స్థానిక సర్పంచ్ సురేష్, గంపవానిపాలెం సర్పంచ్ రామకృష్ణ, కో ఆప్షన్ మెంబెర్ రమణబాబులు దేముడుబాబు దంపతులను సత్కరించారు.

ఉపాధ్యాయుడిని సన్మానిస్తున్న మాజీ ఎమ్మెల్సీ

తాటిపర్తిలో పౌర హక్కుల దినోత్సవం

అవగాహన కల్పిస్తున్న అధికారులు

ప్రజాశక్తి-మాడుగుల:మండలంలోని తాటిపర్తి పంచాయతీలో పౌరహక్కుల దినోత్సవం నిర్వహించారు. మంగళవారం నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఎస్సీ ఎస్టీ డివిజన్ విలేజ్ అండ్ మానిటరింగ్ కమిటీ మెంబర్ మరువాడ ఈశ్వరరావు పాల్గొని గ్రామంలో ఎస్సీ ఎస్టీల సమస్యల పై అధికారులతో చర్చించారు. గ్రామంలోని ఎస్సీ ఎస్టీలకు తాగునీరు, బంజరు భూముల గుర్తించి ఇవ్వాలని రెవిన్యూ అధికారులకు విజ్ఞప్తి చేసినట్లు ఈశ్వరరావు తెలిపారు. విద్యుత్ సమస్యను వెంటనే పరిష్కరించాలని తెలియపరిచినట్లు ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ ఎస్టీ విలేజ్ అండ్ మానిటరింగ్ కమిటీ మెంబర్ మరువాడ ఈశ్వరరావు, మండల పరిషత్ అధికారి మీనా కుమారి, డిప్యూటీ తహసిల్దార్ లక్ష్మయ్య, ఏపీవో ఈశ్వర్ రావు, పంచాయతీ సెక్రెటరీ, గ్రామ సర్పంచ్ జల్లి సూరి ప్రకాష్ పాల్గొన్నారు.

స్వాధీనం చేసుకున్న లారీలు

ఇసుక లారీలు సీజ్

ప్రజాశక్తి -నక్కపల్లి:మండలంలోని వేంపాడు టోల్ ప్లాజా వద్ద మంగళవారం అక్రమంగా తరలిస్తున్న 4 ఇసుక లారీలు సీజ్ చేసి జరిమానా విధించినట్లు సిఐ కుమారస్వామి తెలిపారు. రాజమండ్రి నుండి అచ్యుతాపురం 4 లారీల్లో ఇసుక అక్రమంగా తరలిస్తుండగా సమాచారం మేరకు టోల్ ప్లాజా వద్ద లారీలను సీజ్ చేసి ,జరిమానా విధించినట్లు సిఐ వెల్లడించారు .ఇసుక అక్రమంగా తరలిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.

ఘనంగా వృద్ధుల దినోత్సవం

ప్రజాశక్తి-గొలుగొండ:స్థానిక ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద డాక్టర్ శ్యాంకుమార్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ వృద్ధుల దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్యాంకుమార్ 60 సంవత్సరాల పైబడి వృద్దులు ఆరోగ్య జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. తరుచుగా ఎదుర్కొనే సమస్యలు బిపి, షుగర్, కీళ్ల నొప్పులు, ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బిపి, షుగర్ పరీక్షలు చేస్తున్నామన్నారు. 60 సంవత్సరాల వృద్దులు ఆసుపత్రికి వచ్చి వైద్య పరీక్షల చేయించుకోవాలన్నారు. వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

అవగాహన కల్పిస్తున్న వైద్య సిబ్బంది

చెక్కపై చెక్కిన గాంధీ ముఖచిత్రం(ఇన్‌సెట్‌లో రవి)

అద్భుతం..మహాత్ముని ముఖచిత్రం

ప్రజాశక్తి -నక్కపల్లి:మండలంలోని చినదొడ్డిగల్లు గ్రామానికి చెందిన సూక్ష్మ కళాకారుడు దార్ల రవి చెక్కపై అద్భుతంగా మహాత్ముని ముఖచిత్రాన్ని ఆవిష్కరించాడు .అక్టోబర్ 2 గాంధీ జయంతిని పురస్కరించుకుని తన సూక్ష్మ కళను ప్రదర్శించాడు. చెక్కపై గాంధీజీ పేరులో మహాత్ముని ముఖచిత్రం ప్రతిబింబించే విధంగా అద్భుతంగా తీర్చిదిద్దాడు .

ఆంధ్ర చెస్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షునిగా వెంకటేశ్వరరావు

ప్రజాశక్తి-నర్సీపట్నం టౌన్: ఆంధ్రప్రదేశ్ చెస్ అసోసియేషన్ నూతన కార్యవర్గ ఎన్నిక ఆదివారం విజయంవాడ లో నిర్వహించారు. స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్, ఆల్ ఇండియా చెస్ ఫెడరేషన్ పరిశీలకుల ఆధ్వర్యంలో జరిగిన ఈ ఎన్నికలలో నర్సీపట్నంకు చెందిన మాసిన వెంకటేశ్వరరావు అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షునిగా ఎన్నికయ్యారు. మంగళవారం ఆయన నర్సీపట్నంలో విలేకరులతో మాట్లాడుతూ, నూతనంగా ఎన్నికైన కార్యవర్గం మూడు సంవత్సరాల పాటు చదరంగం క్రీడాభివృద్ధిపై సేవలందిస్తుందన్నారు. కార్యవర్గం పదవీకాలంలో రాష్ట్రవ్యాప్తంగా చదరంగం సంబంధిత కార్యకలాపాలను పర్యవేక్షించడం, క్రీడాకారులను ప్రోత్సహించడం, తదితర కార్యక్రమాలు చేపడు తుందన్నారు.

కార్యవర్గంలో వెంకటేశ్వరరావు

గ్రామ రెవెన్యూ అధికారుల బదిలీలు

ప్రజాశక్తి -కోటవురట్ల:గ్రామ రెవెన్యూ అధికారుల బదిలీల ప్రక్రియపై మంగళవారం కార్యాలయ అధికారులు వివరాలు వెల్లడించారు.కోటవురట్ల1 నుండి ఆర్ పి దొర కే.కోటపాడు మండలం పెంద్రంగి గ్రామానికి బదిలీ అయ్యారు. కోటవురట్ల 2 అప్పారావు పాయకరావుపేట మండలం పాల్తేరు గ్రామానికి, ఎండపల్లి నుంచి ఎం.చంద్రశేఖర్ అనకాపల్లి మండలం గొలగాం గ్రామానికి, సుంకపూర్ వీఆర్వో బి రమేష్ అనకాపల్లి మండలం బబులువాడ బదిలీపై వెళ్లారు. ఆ స్థానంలో ఉషారాణి పాయకరావుపేట పి ఆర్ బి పురం నుండి బదిలీపై వచ్చారు, పందూరు వీఆర్వో జి ఆర్ ఎస్ ఎన్ రత్నం (ఆషా) రోలుగుంట మండలం జగ్గంపేట గ్రామానికి బదిలీ అయ్యారు, ఆ స్థానంలో జి సన్యాసి రాజు నర్సీపట్నం మండలం వేములపూడి నుంచి బదిలీపై వచ్చారు. కైలాస పట్నం వీఆర్వో శ్రీకాంత్ పరవాడ మండలం ఈబోనంగి గ్రామానికి బదిలీపై వెళ్ళగా ఆ స్థానంలో నర్సీపట్నం చెట్టు పల్లి నుండి బి రామకృష్ణ వచ్చారు. కోటవురట్ల మండలం పాములవాక గ్రామ నుండి పి వి ఎస్ ఆర్ చంద్ర మూర్తి పీకే పల్లి బదిలీ అయ్యారు. ఆ స్థానంలో కోటవురట్ల మండలం నుండి పీకే పల్లి వీఆర్వో సిహెచ్ మాణిక్యం బదిలీపై వచ్చినట్లు కార్యాలయ వర్గాలు వెల్లడించాయి.

నేటి నుండి శ్రీ ప్రకాష్‌లో కబడ్డీ, వాలీబాల్ పోటీలు

ప్రజాశక్తి -నక్కపల్లి:సి.బి.ఎస్.ఈ బోర్డు నిర్వహిస్తున్న క్లస్టర్ - 7 (ఆంధ్రా, తెలంగాణా) బాలికల కబడ్డీ, వాలీబాల్ పోటీలు పాయకరావుపేట శ్రీ ప్రకాష్ విద్యానికేతన్‌లో ఈ నెల 2 నుండి 4వ తేదీ వరకూ జరగనున్నాయని విద్యా సంస్థల సంయుక్త కార్యదర్శి విజయ్ ప్రకాష్ తెలిపారు. ఈ పోటీలు బాలికలకు అండర్-14, అండర్-17, అండర్-19 విభాగాలలో జరుగుతాయని,ఈ పోటీల్లో ఆంధ్రా తెలంగాణా నుండి సుమారు 1200 మంది విద్యార్థినులు పాల్గొంటున్నారని తెలిపారు. ఆటలకు కావాల్సిన అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని విజయ ప్రకాష్ వెల్లడించారు.

విశాఖ ఉక్కును సెయిల్‌లో విలీనం చేయాలి

-జెఎసి యువజన, విద్యార్థి సంఘాల దీక్షలో వక్తల డిమాండ్

విద్యార్థులతో కలిసి అభివాదం చేస్తున్న కొణతాల

ప్రజాశక్తి- విశాఖ కలెక్టరేట్ : విశాఖ ఉక్కును సెయిల్‌లో విలీనం చేసి పూర్తిస్థాయి సామర్థ్యంతో నడిపించాలని జివిఎంసి గాంధీ విగ్రహం వద్ద జెఎసి ఆధ్వర్యాన జరిగిన యువజన, విద్యార్థి నిరాహారదీక్ష శిబిరంలో పలువురు వక్తలు డిమాండ్ చేశారు. విశాఖ ఉక్కు రక్షణ కోసం రాష్ట్రవ్యాప్తంగా ఈ నెల 1, 2, 3 తేదీల్లో నిరాహార దీక్షల నిర్వహణకు రాష్ట్ర జెఎసి ఇచ్చిన పిలుపు మేరకు జివిఎంసి గాంధీ విగ్రహం వద్ద చేపట్టిన దీక్షలను ఉత్తరాంధ్ర అభివృద్ధి వేదిక కన్వీనర్ ఎ.అజశర్మ ముఖ్య అతిథిగా హాజరై మంగళవారం ప్రారంభించారు. దీక్షా శిబిరంలో విద్యార్థి, యువజన, సామాజిక రంగాల సంఘాల సభ్యులు కూర్చున్నారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎల్‌జె.నాయుడు, ఎఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ఉల్లం నాగరాజు అధ్యక్షతన సభ ఏర్పాటుచేశారు. ఈ సభలో అజశర్మ, ఎస్ఎఫ్ఐ, ఎఐఎస్ఎఫ్, డివైఎఫ్ఐ, ఎఐవైఎఫ్, పిడిఎస్ఒ, కెవిపిఎస్, డిహెచ్‌పిఎస్ నాయకులు మాట్లాడుతూ త్యాగాలతో ఏర్పడిన స్టీల్‌ప్లాంట్‌ను కేంద్రంలో మోడీ ప్రభుత్వం అమ్మకానికి పెట్టి వారి త్యాగాలను బలి పెట్టాలని చూస్తోందని, దీనిని ఉధృత పోరాటం ద్వారా విద్యార్థులు, యువజనులు తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు.

ఒకవైపు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ప్రయివేటీకరణను వ్యతిరేకిస్తామని చెబుతూనే, స్వరములో మార్పు చేసి నష్టాలు వస్తే ఎన్ని రోజులని భరిస్తారని మాట మార్చడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. విశాఖ ఉక్కు ఫ్యాక్టరీని సెయిల్‌లో కలుపుతామని ప్రకటన చేస్తూనే, రాత్రికి రాత్రి 4 వేల మంది కాంట్రాక్ట్ ఉద్యోగులను తొలగించడం దేనికి సంకేతమని ప్రశ్నించారు. వెంటనే విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ కి సొంత గనులు కేటాయించి, ఫ్యాక్టరీని ప్రభుత్వ రంగంలోనే కొనసాగించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డిహెచ్‌పిఎస్ జాతీయ అధ్యక్షుడు జె.ప్రభాకరరావు, కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు ఎం.సుబ్బన్న, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు యుఎస్ఎన్.రాజు, కె.సంతోష్‌కుమార్, ఎఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎన్.శ్రీను, పిడిఎస్ఒ జిల్లా అధ్యక్షులు విశ్వనాథం, కార్యదర్శి లక్ష్మి, ఎఐవైఎఫ్ నాయకులు రాంబాబు, ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి ఎం.చంటి, రజక వృత్తిదారుల సంఘం జిల్లా కార్యదర్శి ఎం.ఈశ్వరరావు, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు రాము తదితరులు ప్రసంగించారు. నాయకులు సాయి,శ్రావణ్, భాను తదితరులు పాల్గొన్నారు.

జిల్లా కార్మిక ప్రజాసంఘాల జెఎసి చైర్మన్ ఎం.జగ్గునాయుడు, వైస్ చైర్మన్ ఎం.మన్మధరావు, జెఎసి నాయకులు ఉప్పిలి రామకృష్ణ తదితరులు మాట్లాడుతూ, ఈ నిరాహారదీక్షా శిబిరంలో పాల్గొన్న విద్యార్థి, యువజన సామాజిక రంగాల నాయకులకు, కార్యకర్తలకు, సభ్యులకు జెఎసి తరపున అభినందనలు తెలిపారు.

అనకాపల్లి:విశాఖ స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణ ఆపాలని, సెయిల్లో విలీనం చేయాలని, సొంత గనులు కేటాయించాలని కోరుతూ మంగళవారం అనకాపల్లి నాలుగు రోడ్ల జంక్షన్ వద్ద ఎస్ఎఫ్ఐ, ఏఐఎస్ఎఫ్, పిడిఎస్ఓ, డివైఎఫ్ఐ, ఏఐవైఎఫ్ తదితర సంఘాల ఆధ్వర్యాన నిరాహార దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు సిహెచ్ శివాజీ, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు గనిశెట్టి సత్యనారాయణ, ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ కో కన్వీనర్ ఆర్.దొరబాబు మాట్లాడుతూ ముడి ఖనిజం తెప్పించి స్టీల్ ప్లాంట్‌ను నడిపించవలసిన బాధ్యత కేంద్ర ప్రభుత్వంపై ఉందని, కాని అలా చేయకుండా ఉత్పత్తిని తగ్గించే లక్ష్యంతో రెండు బ్లాస్ట్ ఫర్నేస్‌లను మూసి వేసే విధంగా కుట్ర చేసిందని విమర్శించారు. రాష్ట్రంలో తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత కూడా విశాఖస్టీల్ ప్లాంట్లో ఉత్పత్తి పెంచడానికి ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం దారుణమన్నారు. కార్యక్రమంలో ఎమ్.రమణ, గీత కృష్ణ, రమణ, బాలాజీ, (ఎస్ఎఫ్ఐ), ఫణింద్ర, బాబ్జి (ఏఐఎస్ఎఫ్), భాస్కర్, జానకిరామ్ (పిడిఎస్ఓ), నాని, శ్రీను, అప్పలరాజు, మోహన్ (డివైఎఫ్ఐ), వి.రాజు, కళ్ళబాబు (ఏఐవైఎఫ్), విద్యార్థులు పాల్గొన్నారు. దీక్షలకు ఐద్వా జిల్లా కార్యదర్శి డి.డి. వరలక్ష్మి మద్దతు తెలియచేశారు.

మాట్లాడుతున్న ఉత్తరాంధ్ర అభివృద్ధి వేదిక కన్వీనర్ అజశర్మ

దీక్షలకు ఎమ్మెల్యే కొణతాల మద్దతు

అనకాపల్లి ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ దీక్ష శిబిరాన్ని సందర్శించి మద్దతు తెలియజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ చేయాలనే నిర్ణయానికి తాము వ్యతిరేకమన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు కేంద్ర మంత్రితో మాట్లాడుతున్నారని, సెయల్‌లో విలీనం చేయాలా, లేక సొంతగనులు ఇవ్వాలని అనేదానిపై ఆలోస్తున్నారని చెప్పారు.

స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణ సరికాదు

చోడవరం : విశాఖ స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణ చేయడం దుర్మార్గమైన చర్యని సిఐటియు జిల్లా కార్యదర్శి గూనూరు వరలక్ష్మి మంగళవారం ఒక ప్రకటనలో మండిపడ్డారు. సంవత్సరాల తరబడి స్టీల్ ప్లాంట్‌లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులు జీవితాన్ని అర్ధాంతరంగా రోడ్డుమీద పడేయొద్దని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం చొరవ తీసుకొని కార్మికులందరినీ విధుల్లోకి తీసుకోవాలని లేకుంటే రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమం చేపడతామని హెచ్చరించారు.

నేటి నిరాహార దీక్షలను జయప్రదం చేయండి

సిఐటియు విశాఖ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్‌కెఎస్‌వి.కుమార్

ప్రజాశక్తి- విశాఖ కలెక్టరేట్ : విశాఖపట్నం స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణ ఆపాలని, సెయిల్‌లో విలీనం చేయాలని డిమాండ్ చేస్తూ అఖిలపక్ష కార్మిక సంఘాల ఆధ్వర్యాన బుధవారం జివిఎంసి గాంధీ విగ్రహం వద్ద చేపట్టే దీక్షలను జయప్రదం చేయాలని సిఐటియు విశాఖ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్‌కెఎస్‌వి కుమార్ పిలుపునిచ్చారు. ఈ దీక్షకు విశాఖ జిల్లాలోని అఖిలపక్ష కార్మిక సంఘాలు, స్వతంత్ర సంఘాలు, వివిధ ప్రభుత్వ ప్రైవేటు పరిశ్రమల్లో పనిచేస్తున్న కార్మికులు పెద్ద ఎత్తున హాజరుకావాలని కోరారు. బుధవారం ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటల వరకు దీక్ష కొనసాగుతుందని పేర్కొన్నారు.

ఉచిత ఇసుక పథకాన్ని అమలు చేయాలి

-సిపిఎం విశాఖ జిల్లా కార్యదర్శి ఎం.జగ్గునాయుడు

ప్రజాశక్తి- విశాఖ కలెక్టరేట్ : రాష్ట్రంలో టిడిపి, జనసేన కూటమి ఇచ్చిన ఎన్నికల వాగ్దానం ప్రకారం ఉచిత ఇసుక ఇవ్వాలని, ఇసుక కొరత నివారించాలని, కార్మికుల సంక్షేమ బోర్డు పథకాలు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర వ్యాప్త నిరసనలకు సిపిఎం రాష్ట్ర కమిటీ పిలుపునిచ్చిందని, దీనిలో భాగంగా విశాఖలో 4వ తేదీన ఆర్‌టిసి కాంప్లెక్స్ నుంచి జివిఎంసి గాంధీ విగ్రహం వరకు చేపట్టే ప్రదర్శన, ధర్నాలను జయప్రదం చేయాలని సిపిఎం విశాఖ జిల్లా కార్యదర్శి ఎం.జగ్గు నాయుడు పిలుపునిచ్చారు. సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఆర్‌కెఎస్‌వి కుమార్, జిల్లా నాయకులు ఎం.సుబ్బారావు, ఆర్ఎస్ఎన్ మూర్తిలతో కలిసి మంగళవారం సిఐటియు జిల్లా కార్యాలయంలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా జగ్గునాయుడు మాట్లాడుతూ, ఇసుక అందుబాటులో లేదని, ధర భారీగా ఉందని తెలిపారు. ఇసుక లభ్యత లేని కారణంగా నిర్మాణాలు పెద్ద ఎత్తున మధ్యలోనే నిలిచిపోయాయని, జిల్లాలో సుమారు 50 వేల మంది కార్మికులకు ఉపాధి తగ్గిపోయిందని, ఆదాయాలు పడిపోయాయని, గృహ యాజమానులు కష్టాల్లో పడ్డారని వివరించారు. భవన నిర్మాణ రంగం మీద ఆధారపడిన ఇతర వ్యాపారాలు దెబ్బతింటున్నాయన్నారు. ఇసుక మాఫియా అక్రమార్జనలు పెరిగిపోయాయని తెలిపారు. ఇసుక ధర, ఇసుక అందుబాటులోనే ఉందని ప్రభుత్వం, అధికారులు చెపుతున్నా, పరిస్థితి దీనికి భిన్నంగా ఉందని పేర్కొన్నారు.

టిడిపి, జనసేన కూటమి ప్రభుత్వం వచ్చాక ఇసుక సమస్య తీరలేదు సరికదా పెరిగిందన్నారు. ఇసుక రీచ్ లు పూర్తిగా ఓపెన్ చేయలేదన్నారు. ఉచిత ఇసుక అని చెప్పినా ఉచితంలేదు సరికదా కొనడానికి కూడా దొరకడంలేదని ఆగ్రహం వ్యక్తంచేశారు.

పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న జగ్గునాయుడు, కుమార్ తదితరులు

జెవివి ఆధ్వర్యాన ఇంద్రజాల ప్రదర్శన

ప్రజాశక్తి-గొలుగొండ: మండల కేంద్రంలో బిఆర్.అంబేద్కర్ గురుకుల పాఠశాలలో మంగళవారం జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో ఇంద్రజాల ప్రదర్శన జరిగింది. మూఢ నమ్మకాలపై విద్యార్థుల్లో అవగాహన కలిగించడానికి, విజ్ఞాన శాస్త్రాల పట్ల చైతన్యం పెంపొందించడానికి, సమాజం మేలు కోరేదే సైన్స్ అని విద్యార్థులకు తెలియ జేయాలనే ఉద్దేశ్యంతో జన విజ్ఞాన వేదిక రాష్ట్ర యూనిట్ సభ్యులను ఆహ్వానించినట్లు ప్రిన్సిపాల్ కోటేశ్వరరావు తెలిపారు. శ్రీరాములు ఇంద్రజాల ప్రదర్శన నిర్వహించగా చెకుముకి రాష్ట్ర కోకన్వీనర్ త్రిమూర్తులు విద్యార్థులనుద్దేశించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అవగాహన కల్పిస్తున్న ఇంద్రజాలికులు

ఎపిఒ సూర్యమణి బాధ్యతల స్వీకరణ

ప్రజాశక్తి-గొలుగొండ: జాతీయ ఉపాధి హామీ పథకం అసిస్టెంట్ ప్రాజెక్టు అధికారి (ఏపిఒ) సూర్యమణి భాధ్యతలు చేపట్టారు. ఇప్పటి వరకు రోలుగుంట మండలం ఎన్ఆర్ఈజిఎస్ ఏపివోగా పనిచేసి బదిలీ పై గొలుగొండ మండలానికి వచ్చారు. ఇప్పటి వరకు ఇన్‌చార్జ్ ఏపివోగా పని చేసిన రాధిక నుంచి సూర్యమణి భాధ్యతలు స్వీకరించారు.